kids around the world

KIDStory™

# ప్రాథమిక శిక్షణ కరదీపిక

"ఒక తరము వారు మరొక తరము వారి యెదుట నీ క్రియలను కొనియాడుదురు"
కీర్తనలు 145:4

# విషయసూచిక


| | పేజీ(లు) |
|---|---|
| **చిన్నారుల కథకు శిక్షణ పునర్విమర్శ** | 4–5 |
| **తరగతి 1** | |
| • ఆహ్వానం | 6 |
| • యేసు చిన్నారులను ఆశీర్వదించుట | 6–7 |
| **తరగతి 2: బైబిల్ కథ చెప్పుట అనగానేమి? / కథను నేర్చుకొనుట** | |
| • సార్వత్రికములు | 8 |
| • బైబిల్ కథలు చేప్పే ప్రక్రియ అనగానేమి? | 8 |
| • పాఠ్య ప్రణాళిక | 9–10 |
| • ఏది విభిన్నం / ఎందుకు బైబిల్ కథలు నేర్చుకోవాలి? | 11 |
| • కథను నేర్చుకొనుట | 12–16 |
| **తరగతి 3: కథను చెప్పుట** | |
| • దేవుని శైలి | 17 |
| • వెలువరచుట | 18–19 |
| • భావ ప్రకటనల పత్రము | 20 |
| **ఇంటివద్ద చేయుటకు అప్పగించిన పని** | 21 |
| **తరగతి 4: ధ్యానములు** | 22–23 |
| **తరగతి 5: కథను మరలా చెప్పండి** | |
| • ఆటలు | 24 |
| • కళ, నాటకం మరియు సంగీతం | 25 |
| **తరగతి 6: తప్పిపోయిన గొర్రె** | 26 |
| **తరగతి 7: ప్రశ్నలను కనుగొనుట మరియు స్పందించుట** | 27–31 |
| • మాదిరి ప్రశ్నలు | 29–31 |
| **తరగతి 8: చివరి అసైన్మెంట్ (కేటాయించబడిన పని)** | 32–33 |
| • పాఠ్య ప్రణాళిక షీట్ | 33 |
| **తరగతి 9: ముగింపు మరియు ప్రతిష్ఠ** | 34 |
| **అపెండిక్స్ (అనుబంధం)** | 35 |


© Kids Around the World 2015

# చిన్నారుల కథకు శిక్షణ పునర్విమర్శ

నగ

స్టోరీ బోర్డు

బంతి

తరగతి #1: ఆహ్వానం మరియు యేసు చిన్నారులను ఆశీర్వదించుట **పేజీ 6**

- – ఆహ్వానం
- – పాల్గొనువారికి సూచనలు మరియు ప్రారంభం
- – కథను చెప్పుటకు పరిచయం
- – స్టోరీబోర్డుతో తిరిగి చెప్పండి
- – ఆటను తిరిగి చెప్పండి
- – ప్రశ్నలు

వెల్క్రో

తరగతి #2: బైబిల్ కథలు చెప్పే ప్రక్రియ అనగానేమి? **పేజీ 8**

- – కథలు చెప్పే ప్రక్రియ మరియు యస్.యస్.లో తేడా
- – పాఠ్యప్రణాళిక
- – కథలు చెప్పడం అనగా ఏమిటి మరియు ఎందుకు?
- – కథలు చెప్పే ప్రక్రియ మరియు నీళ్ళ మీద నడుచుటను గురించి పరిచయం చేయండి
- – కథను నేర్చుకొనుట
- – కథను చమత్కారముతో చెప్పుట

టైమర్

దుస్తులు

తరగతి #3: కథను చెప్పుట **పేజీ 17**

- – దేవుని శైలి
- – వెలువరచుట

తరగతి #4: ధ్యానములు **పేజీ 22**

టైమర్

త్రాడు(లు)

స్టోరీ లైన్ పత్రములు

రంగు పెన్సిళ్లు

పోస్టర్ బోర్డు

(ఆడుకునే) బంకమట్టి

పైప్ క్లీనర్లు

స్టోరీ బోర్డు కథ

తరగతి #5: కథను తిరిగి చెప్పుట **పేజీ 24**

- – విషయమును పరిచయం చేయుట
- – త్రాడును ఉపయోగించుట / ఆట
- – స్టోరీ లైన్ ఆట
- – తిరిగి చెప్పే పద్ధతులను ఆచరించుటకు మరియు ఉపయోగించుటకు బృందములుగా విభజించుట
    - పాటను వ్రాయుట
    - స్టోరీ బోర్డులు
    - పప్పెట్లు (తోలు బొమ్మలు)
    - నాటకం / నటించుట
    - పోస్టర్
    - నృత్యం / పాంటో మైమ్
    - పైప్ క్లీనర్లు / ఆడుకునే బంకమట్టి
    - ఆట

తరగతి #6: తప్పి పోయిన గొర్రె **పేజీ 26**

బీచ్ బాల్

తరగతి #7: కనుగొనుట మరియు స్పందించుట ప్రశ్నలు **పేజీ 27**

- – తల మరియు హృదయం
- – స్పందన; దృష్టి

తరగతి #8: చివరి అసైన్మెంట్ (కేటాయించబడిన పని) **పేజీ 32**

ముగింపు మరియు ప్రతిష్ట **పేజీ 34**

# తరగతి #1
# ఆహ్వానం మరియు యేసు చిన్నారులను ఆశీర్వదించుట

**ఆహ్వానం:** మేము కిడ్స్‌స్టోరీకి అందరిని ఆహ్వానించుచున్నాము. మిమ్ములను మీరు పరిచయం చేసుకోండి మరియు ఒకవేళ మీ గుంపు చిన్నదైనయెడల ప్రతి ఒక్కరూ తమను తాము పరిచయం చేసుకొని వారు ఈ శిక్షణకు ఎందుకు వచ్చారో పంచుకోమని చెప్పండి. చిన్నారులు ప్రాముఖ్యమైన వారు గనుక మనము ఇక్కడ ఉన్నాము మరియు దేవుడు కూడా అలాగే ఆలోచిస్తున్నాడు. ఆయనను ప్రతి ఒక్కరు పిల్లలు, పెద్దవాళ్ళు ఆయనను వ్యక్తిగతంగా తెలుసుకోవాలని కోరుతున్నాడు. నేను మీకు ఒక కథ చెప్పబోయే ముందు ఒక్క నిమిషం మీరు ఒక భాగస్వామిని కనుగొని మీరు చిన్నతనంలో ఉన్నప్పుడు మీరు ఆహ్వానించబడని మరియు ప్రేమించబడని అనుభవాలను పంచుకోండి.

**యేసు చిన్నారులను ఆశీర్వదించుటను గురించి బైబిల్ కథను చెప్పుట**

**ప్రారంభం:** పాల్గొనేవారు జతలుగా కూర్చొని వారి బాల్యంలో ఆహ్వానించబడక లేక ప్రేమించబడక అన్న సంఘటనలను పంచుకొనునట్లు చూడండి.

**పాల్గొనువారి సూచనలను** (పేజీ. 37) చదవండి మరియు ప్రజలు కథ జరిగేటప్పుడు వారు అక్కడ ఉన్నట్లు ఊహించుకొనుటను గమనించండి. ఎవరిని మరియు దేనిని వారు చూస్తున్నారు? కథలో యేమి జరుగుతుందనే విషయానికి ప్రజలు ఎలా స్పందిస్తున్నారు? వారు యేదైనా చూడగలుగుతున్నారు? వారు దేనికైనా స్పందిస్తున్నారా? అంతేకాక, మీ కోరిక ఏదనగా ప్రతి ఒక్కరూ పాల్గొనుటయే. మీ యొద్ద ఒక వజ్రం ఉన్నట్లైతే, ఇక్కడ చెప్పబడుచున్న కథ సజీవంగా కనబడుటకు ప్రతి ఒక్కరూ ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యమును కలిగియున్నారని వివరించుటకు దీనిని ఉపయోగించవచ్చు.) మనము మన ఉద్దేశ్యములను పంచుకొనుచుండగా ఒకరినుండి మరొకరు నేర్చుకొనవచ్చును. ఈ రోజు మీ దృష్టిలో నుంచండి మరియు మనకు తెలిసిన ఇతర బైబిల్ కథలను ఉపయోగించవద్దు. ప్రస్తుతం, కేవలం వింటూ ఊహించుకుందాము – మరియు బైబిల్ చూస్తూ మీరు అనుసరించనవసరం లేదు. ఒకవేళ మీరు బైబిల్ తెచ్చినట్లైతే ఇప్పటికి దానిని మూసి ఉంచండి.

**పరిచయం:** ఇక్కడ మనము యేసు అన్ని రకాల ప్రజలతో అనగా యౌవనులు మరియు వృద్ధులతో పరస్పర సంబంధాన్ని కలిగియుండుటను చూస్తాము. ఆయన బాగుగా ఇష్టపడే ప్రజలను కలుస్తాడు మరియు ఏమాత్రం ఇష్టపడని ప్రజలను కూడా కలుస్తాడు. యేసు కొంతమందిని తనను అనుసరించునట్లు ఎన్నుకున్నాడు. వారిని ఆయన శిష్యులని పిలుస్తాము. వారు జీవితాలను ఆయనవలె జీవించుటను నేర్చుకొనుచున్నారు. ఈ కథను వినండి మరియు యేసు మరియు ఆయన శిష్యులు ఒక ప్రత్యేకమైన గుంపులోని ప్రజలను ఏ విధంగా ప్రస్తావించారో చూద్దాము. ఈ కథ బైబిల్‌లో ప్రస్తావించబడినది కాబట్టి ఇది సత్యము. (ఇప్పుడు మీరు మీ బైబిల్‌ను మూసి ప్రక్కన పెట్టి మీరు ఈ కథను చెప్పండి).

**కథను చెప్పండి: మార్కు 10:13-16**

ఒక రోజు తల్లిదండ్రులు కొందరు తమ చిన్న బిడ్డలను యేసు వారిని ముట్టి ఆశీర్వదించవలెనని ఆయన వద్దకు తెచ్చారు. కానీ ఆయన శిష్యులు ఆయనను ఆటంకపరచవద్దని తల్లితండ్రులను వాదించారు.

జరుగుతున్నది యేసు చూసినప్పుడు, ఆయన తన శిష్యులను కోపపడ్డారు. "చిన్నబిడ్డలను నా యొద్దకు రానియ్యుడి." వారి నాటంకపరచవద్దు! దేవుని రాజ్యము ఈలాటి వారిదే". చిన్నబిడ్డవలె దేవుని రాజ్యమునంగీకరింపని వాడు అందులోనెంత మాత్రము ప్రవేశింపడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని" చెప్పి ఆ బిడ్డలను ఎత్తి కౌగలించుకొని, వారి మీద చేతులుంచి ఆశీర్వదించెను.

**తిరిగి చెప్పండి:** చిన్నారులు స్టోరీ బోర్డును ఉపయోగించండి లేక ఈ కథను తిరిగి చెప్పటానికి ఒక ఆట ఆడండి.

**ప్రశ్నలను కనుగొనండి:**

- ఈ కథ చెప్పబడిన తర్వాత మీరేమి గమనించారు? ఏయే భావనలు కలిగించాయి?
- ఈ కథలో మీరు దేనిని ఇష్టపడ్డారు?
- ఈ కథలో మీరు చిన్నారులను చూశారా? వారి ముఖముల మీద ఏయే భావాలు కనపడుతున్నాయి? వారు శిష్యులను గురించి మరియు యేసును గురించి ఎలాంటి అభిప్రాయాన్ని కలిగియుండవచ్చు?
- తల్లిదండ్రులు వారి పిల్లల విషయంలో యేసువద్దనుండి యేమి కోరుతున్నారో అనేది నేను ఆశ్చర్యపడుతాను?
- తల్లిదండ్రులు పిల్లల విషయంలో, యేసు విషయంలో మరియు శిష్యుల విషయంలో ఏయే నిర్ణయాలు తీసుకున్నారు? ఇతర ఏయే విషయాలలో వారు నిర్ణయాలు తీసుకోగలరు.
- దేవుడు / యేసును గురించి ఈ కథ ఏమి తెలియజేస్తుంది?
- చిన్నారుల విషయంలో శిష్యులు చేసినట్లు మీ సమాజంలో చిన్నారుల విషయంలో ఎవరైనా ప్రవర్తించారా? చిన్నారుల విషయంలో మీ సంఘము ఎలా ప్రవర్తిస్తుంది?
- యేసు వద్దకు రాకుండా సంఘాలు చిన్నారులను ఏయే మార్గాల్లో ఆటంకపరుస్తున్నాయి?
- యేసు వద్దకు రాకుండా చిన్నారులను నేనెలా ఆటంకపరుస్తున్నాను?

**స్పందించే ప్రశ్నలు:**

- ఈ కథ ద్వారా చిన్నారుల విషయంలో దేవుని ఉద్దేశ్యమేమిటని తెలియజేస్తుంది?
- ఈ రోజు మీరు చూసిన మరియు వినిన దానిని బట్టి దేవుడు మీకిచ్చిన పిలుపు ఏమిటి?
- ఈ కథ ద్వారా మరియు మన చర్చ ద్వారా మీరు నేర్చుకొనినదాని నుండి పరిశుద్ధాత్ముడు ఏమి చేయమని మిమ్మును అడుగుచున్నాడని భావిస్తున్నారు?

# తరగతి #2
# బైబిల్ కథ చెప్పుట అనగానేమి? / కథను నేర్చుకొనుట

**బైబిల్ కథ ద్వారా నేర్చుకొనిన లేఖన భాగములు మరియు ఒక సండే స్కూల్ తరగతి జరిగినపుడు చిన్నారులు చూసిన తేడాను పాల్గొనిన వారు పంచుకొనుట ద్వారా తరగతిని ప్రారంభించండి.**

**బైబిల్ కథలు చేప్పే ప్రక్రియ అనగానేమి?**

బైబిల్ కథలు చెప్పే ప్రక్రియ అనగా కథను చెప్పుట కంటే ఎక్కువ. వారు దేవుని వ్యక్తిగతంగా తెలుసుకొనునట్లు, ఆయనను అనుసరించుట ద్వారా వారి జీవితాల్లో ఏమి జరుగుతుందనే అర్థం చేసికొనుట, ఆయన చరిత్ర కథ మరలా మరలా చెప్పబడునట్లు ఆయన వాక్యమును నేర్చుకొనుటయనే విషయాల్ని తెలుసుకొనునట్లు ఆత్మ వారిలో పనిచేయుచూ ప్రజల హృదయములో నేర్చుకునే పరిస్థితిని కల్పిస్తుంది. చిన్నారుల కథ, యేసు క్రీస్తు (సన్నిహిత అనుభవం ద్వారా మరియు సంభాషణ ద్వారా దేవునిని మరియు ఆయన మార్గములను తెలుసుకొనుట) కొరకు ప్రజల్ని చేరుకొని శిష్యులనుగా చేయాలని ఆశించే వారి కొరకు ఇది ఒక తర్ఫీదు.

**సార్వత్రికములు**

ఈ లోకంలో నీవెక్కడికి వెళ్ళినను, ప్రతిచోట ప్రతి ఒక్కరికీ సత్యమైన కొన్ని విషయాలున్నాయి. మీరు ఎటువంటి సంస్కృతిని కలిగియున్నను, వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రజలందరికీ సంబంధించిన సార్వత్రిక విషయాలుంటాయి. మనము చిన్నారులకు దేవుని వాక్యమును బోధించుచుండగా ఈ విషయాలు ఎలా ప్రాముఖ్యంగా మారుతాయో చూద్దాము. వాటిలో ఈ క్రింది విషయాలుంటాయి:

- **కుటుంబము / సంబంధులు**
- **సంగీతము**
- **ఆటలు / సరదాలు**
- **కళలు (కళాత్మక, నాటిక, నృత్య ప్రదర్శనలు)**
- **కథలు**

ఈ కథలోనికి దేవుడు అందమును తీసుకొని రావాలని మేము కోరుతున్నాము కానీ, దేవుడు లేకుండా మా కథలు మీకు చాలా చిన్నదిగా ఉంటుంది. దేవునిని మన చిన్ని కథలో ఇమిడి ఉండమని అడగడం దేవుని సమయానికిని మన సమయానికిని అనుకూలం కాదు. కానీ మీరు దేవుని కథలోనికి అడుగు పెట్టినట్లైతే – మీ జీవితంలో దేవుని కథనంలోనికి అడుగుపెట్టండి – మీరు గొప్ప కథనంలోనికి అడుగుపెట్టగలరు; ఒక విషాదంలోనుండి ఎల్లప్పుడు అందంగా కనపడే కథలోనికి అడుగుపెడతారు. ఇర్విన్ మెక్మానస్.

పాఠ్య ప్రణాళిక

ఒక ఖచ్చితమైన కథారూపం ఎలా ఉంటుంది? యేసు చిన్నారులను దీవించుటను గురించిన కథనాన్ని ఎలా చెప్పామో చూద్దాము.

- **ప్రారంభం:** ప్రజలు తమ వ్యక్తిగత కథలను ఇతరులతో పంచుకొనుటకు ప్రారంభ సమయంలో కథనమునకు సంబంధించిన ఆక్టివిటీ లేక ప్రశ్నను అడుగుట కాదు గానీ ఆ దిశలో ప్రజల మీద ఆధారపడుట. మీరు ఒక చిన్నారిగా లేక ఒక ప్రేమించబడిన వ్యక్తిగా మీ ప్రక్క వారివైపు తిరిగి మీ అనుభవాన్ని పంచుకొనుట. అపుడు అక్కడ ఇలా జరుగుతుంది...

- **పరిచయం:** ఇది **దేవుని కథ** కొరకు ప్రతిఒక్కరిని సిద్ధపరచుట. ఈ కథను చెప్పుటకు వారిని సిద్ధపరచునట్లు మీరు ఏదైనా కథకు సంబంధించిన ముఖ్య విషయాలేమైనా ఉన్నాయా? ముందు చెప్పబడిన కథనానికి మరియు ఈ కథనానికి బాగుగా అర్థం చేసుకొనునట్లు ఏదైనా సమాచారం ఉందా? ఈ రోజు ఉదయం నేను చెప్పినట్లు ఈ కథలో శిష్యులు ఎవరైయున్నారు మరియు ఒక గుంపుకు చెందిన ప్రజలపట్ల యేసు మరియు శిష్యులు ఎలా ప్రవర్తించారు అను విషయాలను గురించి నేర్చుకొనుమని చెప్పియున్నాను. ఇప్పుడు ఈ సమయం...

**ఒకవేళ ఈ గుంపు ప్రారంభమునకు మరియు పరిచయమునకు గల వ్యత్యాసమును తెలుసుకొనుట చాలా కష్టంగా భావించినట్లైతే, పేజీ 10లో ఇవ్వబడిన అభ్యాసమును చూడండి. దానిని చదివిన తర్వాత వారు ఏది ఏమైయున్నదనే విషయాన్ని చెప్పగలిగి యుండాలి.**

- **కథను చెప్పండి:** చెప్పబడిన కథ బైబిల్‌లోనిదని మరియు అది సత్యమని ప్రేక్షకులు తెలుసుకొనునట్లు చేయుట చాలా కష్టం. ప్రజలు తమ బైబిల్‌లను ఈ సమయంలో మూసి ఉంచాలి మరియు కథ మరియు కథను వివరించే వారి మీద ధ్యాసనుంచాలి. మేము తరువాత మరలా కథ చెప్పాలనుకుంటున్నాము

- **తిరిగి చెప్పుట:** లేఖనపరమైన ఖచ్చితత్వమునకు మరియు సందేహ నివృత్తి కొరకు ఇప్పుడు ప్రజలు తిరిగి కథను చెప్పుట చాలా ప్రాముఖ్యమైనది. దీనికి మరొక మార్గమేదనగా పాల్గొనువారు వారి బైబిల్‌లను తెరచి లేఖనముల నుండి ఈ కథను మరలా చదవవలెను. ఎవరైనా ఒకరు ఈ కథను చదువుతుండగా నాయకుడు వాటికి సంబంధించిన ప్రశ్నలు అడుగుతుండగా ప్రతి ఒక్కరూ వాక్యమును చూసి జవాబులు చెప్పగలరు. పాల్గొనువారిని వ్యక్తిగతంగా లేక గుంపుగా ఇతర కార్యకలాపాల్లో వాడబడునట్లు చూడవలెను. చిన్నారులను ఆశీర్వదించే యేసు కథలో, మేము ఫ్లానెల్ స్టోరీ బోర్డు ఉపయోగించి కథను తిరిగి చెప్తాము. మీరు ఒక ఆటను, ఒక పాటను లేక ఒక ఆక్టివిటీని ఉపయోగించవచ్చును. వీటిలో కొన్నింటిని కలిసి ఈ సమయమంతటిలో ఉపయోగించే అనుభవాన్ని పొందుకుంటారు.

- **ప్రశ్నలు కనుగొనండి మరియు స్పందించండి:** నేర్చుకునే ప్రక్రియలో ప్రశ్నలను అడుగుట మరియు కథల గురించి మాట్లాడగలుగుట అనునది చాలా క్లిష్టమైనది! మనము కథలోని వాస్తవాలను గురించి బోధించుటకు అలవాటుపడ్డాము కానీ మన భావాలు మరియు హృదయస్పందనను గురించి ఆలోచించము. ఒక నాయకుడు కొన్ని వాస్తవాల నుండి మీ హృదయము మరియు జీవితములో దేవుడు ఏమి చేయుచున్నాడనే విషయాలను జ్ఞాపకంలోనికి తెచ్చునట్లు గుంపును నడిపించవలెను. దీనికి స్పందనగా, మీ గుంపులో ప్రతి ఒక్కరితో పరిశుద్ధాత్మ దేవుడు మాట్లాడవలెనని మీరు ప్రార్థన చేయుచుండగా ఒకటి లేక రెండు ప్రశ్నలు ఉండవలెను. పాఠ్యాంశాలన్నీ నడిపించబడుటకు ఒకే అన్వయింపు ఉంటుంది. కథలు చెప్పే ప్రక్రియతో ఇది విభిన్నంగా ఉంటుంది. ప్రతి ఒక్కరు నడువవలసిన త్రోవను తెలుసుకొనునట్లు ఆత్మదేవుడు ప్రతి ఒక్కరితో మాట్లాడవలెనని కోరుచున్నాము. మీ బృందపు సభ్యులనుండి విభిన్నమైన స్పందనలు కలిగియుండుట వింతైనదేమియు కాదు. ఇది చాలా మంచిది! దేవుడు ఏదైతే చెప్పాడో దానికి ప్రతి ఒక్కరూ ఎలా తమ విధేయతను చూపుతారనే విషయాన్ని రాబోయే వారాల్లో ఫాలో అప్ జరుగుతుంది.

### ప్రారంభములు మరియు పరిచయ వాక్కులు

క్రింద ఇవ్వబడిన విభిన్న వాక్కులను యాదృచ్ఛికంగా చదవండి మరియు ఈ మాటలు ప్రారంభములా లేక పరిచయ వాక్కులా అని పాల్గొనువారితో చెప్పించండి.

| ప్రారంభం | పరిచయం |
|---|---|
| • నీవు ఎప్పుడైనా తప్పిపోయావా? | • ఒక సమరయుడు యూదా ప్రజల ద్వారా ప్రేమించబడలేదు. |
| • నీకు సహాయం చేయునట్లు ఇతరులపై ఎప్పుడు నమ్మకముంచావు? | • ఒక పాఠము నేర్పుటకు యేసు చెప్పే కథయే ఉపమానము. |
| • నీవు దేనినైనా పోగొట్టుకొనియుంటే మీకు నిజంగా బాధను కలిగించేది ఏది? | • కుష్టు అను ఒక వ్యాధినుండి ఈ రోజు బాగుపడ వచ్చును. కానీ యేసు ఇక్కడ ఉండగా ఈ వ్యాధి కలిగియున్న వారి నుండి లేనివారు దీనిని పొందుటను గూర్చి భయపడుతున్నారు. ఒకవేళ నీకు ఉండియుంటే అందరికీ దూరంగా బ్రతకవలసిన పరిస్థితి. |
| • నీవు నిజంగా భయపడిన సంఘటనను గురించి చెప్పుము. | • కథను వినుటకు ముందు యేసు 5000 మందికి ఆహారం పెట్టినట్లు మనము చూస్తున్నాము. |
| • ఈ లోకంలో మీరెక్కడకైనా వెళ్లాలనుకుంటే ఎక్కడికి వెళ్తారు? | |

**ఏది విభిన్నమైనది:**

బైబిల్ కథలు చెప్పే ప్రక్రియ బైబిల్‌తో ప్రారంభించబడుతుంది మరియు పరిశుద్ధాత్ముడు బోధకునిగా అనుమతించును. నాయకుని పాత్ర ఏదనగా సదుపాయకునిగా ఉండుట కాని మరియు బైబిల్ బోధకునిగా కాదు. దీని అర్ధమేమి? మనము...

- **అన్వేషించు మరియు అనుభవించు VS. వివరించు:** నాయకుడు పాల్గొనువారిని బైబిల్ మరియు కథలోనికి నడిపించవలెను కానీ దాని అర్ధమును వివరించుటకు లేక బోధించుటకు కాదు.
- **సదుపాయపరచుట VS. బోధించుట:** ఎవరైతే చిన్న గుంపు నాయకులుగా ఉంటారో వారికి ఇది కఠినంగా ఉండవచ్చు. సంభాషణ జరుగునట్లు మరియు ప్రశ్నలకు జవాబులిచ్చునట్లు సమస్తము తిరిగి కథ వద్దకు తెచ్చుట.
- **వినుట VS. మాట్లాడుట:** నాయకునిగా, పరిశుద్ధాత్మకు చెవియొగ్గే స్థాయిలో నీవుండాలని ఆశించినట్లైతే జవాబులిచ్చుటకు భయపడకుము.
- **కథ VS. వర్తమానము:** కథలద్వారా పరస్పర సంభాషణ కాని వర్తమానము ద్వారా ఒక్కవైపు నుండి దోహదపడుతుంది.

**ఎందుకు బైబిల్ కథలు చెప్పడం?**

కాబట్టి చిన్నారులకు బోధించుటకు బైబిల్ కథలు చెప్పే ప్రక్రియ ఎందుకు ఉపయోగిస్తాము?

- ప్రపంచంలో 2/3 వంతు ప్రజలు చదవలేరు. వారు కథల ద్వారా నేర్చుకుంటారు.
- యేసు ఎల్లప్పుడు కథలు / ఉపమానముల ద్వారా బోధించేవారు (మత్తయి. 13:34)
- బైబిల్లోని 75% కథల రూపంలో వ్రాయబడింది.
- దేవుని మాటలు నా మాటలకంటే చాలా శక్తివంతమైనవి.
- పరిశుద్ధాత్ముని ద్వారా దేవుని వాక్యము ప్రజల జీవితాల్ని మార్చివేస్తుంది.
- సార్వత్రికంగా, ప్రజలు కథలను ప్రేమిస్తారు. వాటిని మీరు ఎక్కడైనా ఎవరితోనైనా ఉపయోగించవచ్చు.
- ప్రజలు దేవుని వాక్యమును తెలుసుకొనేకొలదీ దేవునితో సన్నిహిత సంబంధం పెరుగుతుంది.
- దేవుని గురించి తెలియని వారికి చిన్నారులు దేవుని కథలను మరలా వారికి చెప్పవచ్చును.

**నీళ్ళ మీద యేసు మరియు పేతురు నడిచిన కథనం (మత్తయి 14:22-33)**

ఒక పాఠమును మనందరం కలిసి సిద్ధం చేద్దాము: **3 నుండి 4గురుతో కలిసి బృందములను తయారుచేద్దాము. ఈ గుంపుల్లో, మత్తయి 14:22-33 నుండి నీళ్ల మీద యేసు మరియు పేతురు నడిచిన కథను చదువుదాము. వారు గుంపులుగా విభజింపబడక ముందు మీరు కథను వివరించాలి.**

**దానిని చదివిన తరువాత, వారు ప్రారంభం మరియు పరిచయంను వివరించునట్లు రానివ్వండి.**

## కథను నేర్చుకొనుట

ఇప్పుడు కథను నేర్చుకునే సమయం. జ్ఞాపకముంచుకోండి, ఇది చెప్పవలసిన కథయే, కానీ కేవలం వాస్తవాలను గుర్తుంచుకొనుట కాదు. మీరు ఇంటికి వెళ్లినప్పుడు ఇక్కడ మీ అనుభవమును ప్రజలతో పంచుకొనినయెడల మీరు చెప్పాలనుకున్న వాటిని ప్రతీది ఆలోచించి కంఠస్థం చేస్తున్నారా? కాదు! మిమ్మల్ని ప్రభావితం చేసిన ప్రజలను మరియు సంఘటనలను మాత్రమే మీరు జ్ఞాపకముంచుకుంటున్నారు. ఇది దేవుని కథ నుండి ఎందుకు విభిన్నంగా ఉంటుంది? మా ప్రేక్షకులతో కలిసి ఆయన కథలను ఉత్తేజంతో మరియు భావప్రకటనతో చెప్పాలని ఆశిస్తున్నాము. మేము కేవలం చిన్నారులను కథలోనికి నడిపించుట మాత్రమే కాక, దేవుడెలాంటివాడో ఆయన ఎలా పని చేయునో తెలుసుకొని వారు ఇతరులకు కథలను మరలా చెప్పునట్లు చేయుదుము.

మొదటిగా మనలను మనము సిద్ధపరచుకొనవలెను...

**మీ హృదయమును సిద్ధపరచుకొనుము**

మీ హృదయము పరిశుద్ధాత్మకు చెవియొగ్గి స్పందించే స్థాయిలో ఉన్నదా? లేని యెడల, అది దేనిని తీసుకుంటుంది?

- **ప్రార్థన:** మీరు దేవునితో మాట్లాడుచుండగా ఆయన మీతో మాట్లాడునట్లు అనుమతించుచున్నారా?
- **కథను చదవండి:** మీరు ఈ కథను అనేకసార్లు సాధ్యమైతే విభిన్నమైన అనువాదాల్లో చదవండి. దేవుడు మీకేమి ప్రత్యక్ష పరచుచున్నాడు? ఈ కథలో ఎవరితో మీరు మిమ్ములను సంబంధించుకొనుచున్నారు? పరిశుద్ధాత్మ మీ హృదయములని సిద్ధపరచుచుండగా ఆయన మీకు దీనిని చూపిస్తున్నాడని జ్ఞాపకముంచుకోండి. మీరెవరికైతే కథను చెప్తున్నారో ఆ గుంపులోని వారితో ఆత్మ విభిన్నంగా మాట్లాడవచ్చును.
- **దృష్టి కోణం:** నేర్పించబోయే లేఖనమును గురించి ఆలోచించండి. ఆత్మ మీకు దేనిని ప్రత్యక్షపరుస్తుంది. సభికులు దేనిని వినవలెను మరియు నేర్చుకొనవలసిన అవసరం ఉంది? అక్కడ ఉన్నట్లు ఊహించుకోండి – మీరేమి చూస్తున్నారు, గ్రహించుచున్నారు, వింటున్నారు – అది ఎలాంటి భావాన్ని మీకు కలిగిస్తుంది? విభిన్నమైన పాత్రలు ఎవరు మరియు ఈ పరిస్థితిపై వారి దృష్టికోణం ఎలా ఉంది? దేవుని దృష్టి కోణం ఏమైయున్నది? ఇటువంటి ప్రశ్నలకు జవాబులివ్వండి: ఎవరు? ఏమిటి? ఎప్పుడు? ఎక్కడ? ఎలా? భౌతికంగా మీరు అక్కడ ఉండి 3వ వ్యక్తి వివరించినట్లుగా మీరు కథను చెప్పండి.

**కథను విడగొట్టండి లేదా విభజించండి**

ఈ కథను జ్ఞాపకముంచుకొనుటకు మీకు సహాయపడే కొన్ని మార్గాలేవి? దీనిని 4 లేక 5 "అధ్యాయాలుగా" లేక సన్నివేశములుగా విడగొట్టడం ఉత్తమం. ప్రతి సన్నివేశం లేక పరిస్థితిని మీ మనస్సులో ఊహించుకొనునప్పుడు మీరు కథ యొక్క వివరణలను పూరించండి.


బైబిల్‌లో ఉన్నది ఉన్నట్లు మీరు కథను చెప్పుటయనునది చాలా **క్లిష్టమైనది**. ఇది బైబిల్ ప్రకారంగా ఖచ్చితమైనదై యుండవలెను. దీని అర్థమేమనగా మనము మన స్వంత మాటలను మరియు వ్యాఖ్యానములను ఈ కథకు కలపకూడదు! కథలో ప్రేక్షకులు నిమగ్నమయ్యేటట్లు మరియు ఎప్పుడు దీనిని జ్ఞాపకముండునట్లు చేయండి, కేవలం దేవుని మాటలను మాత్రమే ఉంచాలి కానీ మన స్వంత మాటలు కాదు. చివరిగా, మేము ప్రతి ఒక్కరిని బాగుగా నేర్చుకొనాలని ప్రోత్సహిస్తున్నాము ఎందుకనగా వారు ఇతరులకు కూడా తిరిగి చెప్పవలసియున్నది.

మీరు ఈ కథను నేర్చుకొనుటకు ఇక్కడ కొన్ని మార్గములున్నాయి. కథను నేర్చుకొనుటకు సరియైన లేక సరియైనది కానీ మార్గం ఏదియు లేదు. మీకు బాగుగా పనిచేయు మార్గమును మీరు కనుగొనవలెను.

- **చదవండి మరియు చెప్పండి:** కథను చదవండి, బైబిల్ మూసివేసి కథను పెద్దగా అందరికీ చెప్పండి. మీరెంత ఖచ్చితత్వమును పాటిస్తూ కథను చదవండి. దీనిని అనేకసార్లు చేయండి.
- **సంఘటనల జాబితా తయారుచేయండి**
- **మైండ్ మ్యాప్స్ (పేజీ 14)**
- **కథను గీయుట (పేజీ 15)**
- **గది ప్రదేశములు:** గదిలో చుట్టూ తిరుగుతూ విభిన్న సన్నివేశాల లేక విభిన్న బైబిల్ పత్రాలను వివరించండి. దానిని గురించి చెప్పేటప్పుడు భౌతికంగా మీరు అక్కడ ఉన్నట్లు అనుకోండి.
- **చేతులతో చూపుట**: ఉదా: సృష్టిని గురించి చెప్పేటప్పుడు మీ చేతులతో గుండ్రని ఆకారమును చూపుట.
- **మూల వాక్యములు:** ప్రతి సన్నివేశమునకు లేక భాగమునకు
- **దృశ్యపూర్వకంగా:** యూట్యూబ్ వీడియోస్, ఫ్లాన్నెల్ స్టోరీ బోర్డు, చిన్న పిల్లల కథల పుస్తకాలు, వార్తాపత్రికలు

ఇది కేవలం కథలోని మాటలను బట్టి కాదు కానీ, మన మనస్సులోనున్న చిత్రాలనుండి కథను చెప్పుట. ఇది బాగుగా పనిచేస్తుంది!

ఒక శిక్షణనిచ్చేవానిగా, కథను జ్ఞాపకముంచుకొనునట్లు మీకు ఉత్తమమైన మార్గము ఏది పనిచేయునో ఎంచుకోండి. శిక్షణనిచ్చేవారికి సహాయపడు నిమిత్తం ఈ సాధనాలను వాడుకొనుట చాలా ప్రాముఖ్యమైనది మరియు నడిపించేవారిని వీటిని వాడమని ప్రోత్సహించండి. కథను చెప్పుటకు ఉపయోగపడే ఏ సాధనాల కోసమైనా వెదకుట మంచిది, కొన్నిటిని తెలుసుకొనుట ద్వారా ఎక్కువ సౌకర్యంగా మరియు సులభంగా ఉంటుంది. పాల్గొనువారికి ఏది ఉత్తమమైనదో తెలుసుకొనునట్లు వారిని అనుమతించండి. చిన్నారులు తిరిగి ఈ కథను చెప్పుటకు అనుమతించుట చాలా సత్యము. విభిన్నమైన రీతుల్లో నేర్చుకునే విధానాలను విభిన్న పద్ధతులను ఉపయోగించుటకు జ్ఞాపకముంచుకోండి.


కథ

# కథను గీయుట

బైబిల్ కథ ______________________

బైబిల్ వాక్యము ___________________

**కథను రచించుట**

ఒక వస్తువును లేక విషయమును యోగ్యమైనదిగా మరియు అర్ధవంతమైనదిగా చేయుటను క్రాఫ్టింగ్ అంటారు. ఇది నైపుణ్యత మరియు శ్రద్ధగా ధ్యాసనుంచుట ద్వారా జరుగుతుంది. మనము బైబిల్ కథలు చెప్పుటలో ఒక కథను రచిస్తున్నప్పుడు, కేవలం లేఖనములను కంఠస్థం చేయుట మాత్రమే కాదు గానీ ఈ క్రింది విషయాలు లెక్కలోనికి తీసుకొని ఒక కథలాగా చెప్పటం అవసరం:

- **ఊహాత్మక జ్ఞానం:** బైబిల్ రచయితలు చదివేవారు వారి వారి సంస్కృతులకు అనుగుణంగా వారు బైబిల్‌ను చదివి అర్థం చేసుకొనునట్లు వ్రాసియున్నారు. ఉదా: మంచి సమరయుని గురించి చెప్పబడిన ఉపమానములో యూదులు సమరయులతో దూరంగా వుందురని వారికి తెలియును. వారికి ఆ విషయం తెలియును గానీ మనకు తెలియదు. ఈ సమాచారమును పరిచయంలో చెప్పవలసిన అవసరత ఉన్నది. సాధ్యమైతే, మీ వాక్యమును బలపరచునట్లు ఇతర లేఖనములను వాడండి.
- **వయస్సు పొందిక:** ఆ కథలోని మాటలు లేక ఉద్దేశ్యములు వివరణ లేకుండా చిన్నారులు అర్థం చేసుకోలేకపోతున్నారా? చిన్నారులు అర్థం చేసుకొనునట్లు ప్రత్యామ్నాయ పదాలు వాడుట ఉత్తమమైనదే కానీ, అది లేఖనపరంగా సరియైనదై యుండవలెను లేక పరిచయంలో వివరించబడవలెను.
- **ఏది అవసరం కాకపోవచ్చు:** కొన్ని వివరణలు ఎక్కువగా ఉండుట ద్వారా కథను తక్కువగా చెప్పుట ద్వారా ప్రజలు ప్రాముఖ్యమైన దానిని కోల్పోతారు. ఉదాహరణలు ఏవనగా కథలోని అన్ని పేరులు, సంఖ్యలు, మరియు ప్రాంతాలు గుర్తుపెట్టుకొనుట కష్టమేమీ కాదు గానీ పాల్గొనే వారికి చాలా తికమకపెట్టవచ్చు.
- **ప్రారంభ మరియు ముగింపు వాక్కులు:** ఏ నేపథ్య సమాచారము అవసరము గత కథనాల నుండి ఏదైనా మార్పు అవసరమా?
- **సాంస్కృతిక నేరములు:** కథలోని విషయాలు పాల్గొనువారిని బాధపెట్టవచ్చు కాబట్టి సున్నితంగా ఉండండి (యేసు బావి వద్ద స్త్రీతో ఒంటరిగా ఉండుట).

**ప్రతి ఒక్కరి కథను వ్యక్తిగతంగా 10 నిమిషాలు నేర్చుకొనునట్లు చూడండి. ప్రతి ఒక్కరూ కథ చెప్పునట్లు అవకాశం లభించునట్లు వారు ఇద్దరిద్దరుగా లేక చిన్న గుంపులుగా విడిపోవునట్లు చూడండి. కథను చెప్పుట ప్రాముఖ్యం కానీ మాటకు మాట సరిగ్గా ఉందో లేదో చూసుకుంటూ పరిపూర్ణంగా చెప్పుట ప్రాముఖ్యం కాదని తెలియజేయండి.**

# తరగతి #3
# కథను చెప్పుట

**దేవుని శైలి**

మనము కొన్ని విషయాలను ఈ కథ చెప్పే విధానంలో కలిపి చిన్నారులు బైబిల్ కథలోనికి వెళ్లేటట్లు చేద్దాము. జ్ఞాపకముంచుకోండి, బైబిల్ దేనిని గురించి చెప్తుందో అదే ఖచ్చితంగా చెప్పాలి కానీ మన స్వంత మాటలు దీనికి కలపకూడదు. ముందుగా మనము దేవుడు తన ఉపమానములు చెప్తూ ఉపయోగించిన కొన్ని సూత్రములను చూద్దాము. ఆయన వారిని ఉన్నట్లుగా చేయగా వారిలా...

- **గుర్తుంచుకోదగినవి:** మీరు మరిచిపోలేని మార్గాల్లో దేవుడు తన వర్తమానాన్ని అందిస్తాడు; కథను అనుభవించునట్లు అవి మనలను అనుమతిస్తాయి. కొన్ని ఉదాహరణలేవనగా: జలప్రళయం తర్వాత దేవుడు ఆకాశంలో పెట్టిన ఇంద్రధనస్సు మరియు తోమ యేసు చేతులలోని గాయాల్లో వ్రేళ్ళు ఉంచిన అనుభవం.

- **ఊహించనిది:** కొన్నిసార్లు కొన్ని సందేశాలు ఊహించని విధంగా వస్తాయి. కొన్ని ఉదాహరణలేవనగా: బాలాము మరియు గాడిద, మోషే మరియు మండుచున్న పొద, సౌలు చూపును పోగొట్టుకొనుట, బైబిల్లోని విభిన్న స్వస్థతలు (నామాను, గ్రుడ్డి వారు మరియు కుంటివారు). మనము మనం కలుసుకునే ప్రదేశములను, కూర్చునే స్థానాలను లేక చీకటి / వెలుతురులతో మన మూడ్స్‌ను సృష్టించుకొనుట ద్వారా మన పరిస్థితులను మార్చుకొనుట.

- **బహుళ-ఇంద్రియములు:** దేవుడు తన కథను గుర్తుంచుకొనునట్లు ఇంద్రియములను వాడుతాడు మనము ఎంతగా భావాలను మరియు ఆక్టివిటీలను (క్రియాపూర్వకంగా) మనము ఉపయోగిస్తే మనము అంతగా జ్ఞాపకముంచుకుంటాము!

    - **దృశ్యరూపకం:** మనము ప్రత్యేకంగా దృశ్యరూపక ప్రజలము మరియు ప్రజలు కథను చూచునట్లు విషయాలను కలిగియుండుట చాలా సహాయకరంగా ఉంటుంది.

        - **వస్తువు:**

**నీళ్ళ మీద నడచుచున్న యేసు మరియు పేతురు కథను చెప్పుటకు ఉపయోగపడునట్లు ప్రతి గుంపుకు ఒక్కొక్క రంగు దుస్తులు ఇవ్వండి.**

        - **చిన్నారుల స్టోరీ బోర్డులు** (తర్వాత వీటిని గురించి ఎక్కువగా తెలుసుకుంటాము)
        - **దుస్తులు**

    - **తాకుట:** ఉదాహరణలు: వస్తువులు పట్టుకొనుటకు లేక చుట్టూ అందించుటకు, చిన్నారులపై నీళ్ళు చల్లుట
    - **వినుట:** ఉదాహరణలు: శబ్ద ప్రభావములు; వర్షపు జల్లు శబ్దం కొరకు అరచేతులు రాయుట
    - **వాసన చూచుట:** ఉదాహరణలు: సాంబ్రాణి కాల్చుట, దృశ్యమునకు మరియు వాసనకు చేప
    - **రుచి:** ఉదాహరణలు: రుచికి ఆహారం (మన్నా)

- **దానిని జీవించండి:** యేసు తన శిష్యులతో కలిసి జీవించాడు – ఆయన వారికి కేవలం నేర్పుట మాత్రమే కాక వారికి ఒక ఉదాహరణగా ఉన్నాడు. ఆయన తనను తాను హెచ్చించుకొనలేదు గానీ వారికి పరిచారం చేశాడు. మనము దానినే ఎలా చేయగలము? అనేకసార్లు కేవలం మన క్రియలు మరియు వైఖరులు యేసు ఎవరు అని మరియు బైబిల్ కథల్లో ఆయన ప్రజలకు ఎలా స్పందించాడనే అర్థం చేసుకొనుటకు సహాయపడతాయి.

**చిన్న గుంపుల్లోని ప్రజలతో విభిన్న భావములను వ్యక్తపరచునట్లు వారు వీలైనన్ని బైబిల్ కథలతో వచ్చునట్లు వారికి 3 నిమిషాలు వ్యవధిని ఇవ్వండి.**

**కథను చెప్పుటకు విభిన్న మార్గములు**

- **మొదటి వ్యక్తి:** మీరు కథలోని ఒక వ్యక్తివలె ఉండుట
- **మూడవ వ్యక్తి:** కథ చెప్పేవానివలె ఉండుట
- **కళా దాడి:** కాగితము, రంగు పెన్సిల్లు, మార్కర్లు
- **వస్తువులు:** దుస్తులు, సెంటు సీసా
- **నాటకం**
- **చేతి కదలికలు**
- **ప్రేక్షకుల పాలుపంపులు**
- **ఒక వ్యక్తి కథను చదువుతుండగా మరొక వ్యక్తి దానిని నటించుట**

**వెలువరచుట:**

- **కదలిక:** మీ కుర్చీకి అతుక్కుపోవద్దు. ఒకవేళ కథ ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతమునకు కదులుతుంటే, ప్రత్యేకంగా చుట్టూ తిరుగుట మంచిదే.

- **భావ ప్రకటనలు:** మీ ముఖ కవళికలు కథను నమ్మదగినట్లుగా చేస్తుంది; మీరు మీ ముఖభావ ప్రకటనలు ఎక్కువగా ఉన్నట్లు చెప్పవలసిన అవసరం లేదు. **పాల్గొనువారిని వారి భాగస్వామి తిరగమని చెప్పండి. తరువాతి పేజీలోని ముఖ భావప్రకటన షీట్‌ను ఉపయోగించి, ఒక వ్యక్తి తన ఎదురుగా ఉన్నవ్యక్తి చేయునట్లు 5 భావప్రకటనలను ఎన్నుకొనవలెను. తరువాత అవతల వ్యక్తితో దానిని చేయించండి. ఇక్కడ వైవిధ్యమేదనగా ఒక వ్యక్తి భావప్రకటనను చేస్తే ఎదురుగా ఉన్న వ్యక్తి దానిని గ్రహించవలెను.**

- **ప్రేక్షకులు పాల్గొనుట:** కొన్నిసార్లు కథను వాస్తవంగా చెప్పుటలో కొందరు లేక అందరూ చిన్నారులు పాల్గొనుటయనునది సరదాగా ఉంటుంది. ఇది ఈ క్రింద ఇవ్వబడిన వాటితో జరుగవచ్చు:

    - **పాల్గొనువారు చెప్పే లేక స్పందించునట్లు మరలా మరలా వాడే మాటలు/వాక్యములు**
    - **చేయి మరియు శరీర కదలికలు**
    - **శబ్ధ ప్రభావములు**
    - **పాట**
    - **చురుకుగా పాల్గొనుట:** పూర్తి కథను లేక కథలోని భాగములను తీసుకొని నటించుట

- **స్వరము:** స్వరము కథలో చురుకుదనాన్ని తెస్తుంది. ఒక గుంపులో లేక తరగతి 1లో ఒక్కటే స్వరశైలితో మాట్లాడితే విసుగుపుదుతుంది. ఈ క్రింది వాటిని చూపించండి:

    - **యాసలు**
    - **హెచ్చు తగ్గులు**
    - **విరామం:** ఇది కథ మరియు చర్చలో చాలా ప్రభావితంగా ఉంటుంది. నిశ్శబ్దాన్ని గురించి భయపడకండి. నిశ్శబ్దంలోను/ మౌన ధ్యానంలోనూ పరిశుద్ధాత్మ పనిచేయునట్లు చేస్తుంది మరియు తద్వారా ఈ కథ ప్రజల తలలో నుండి హృదయాల్లోకి వెళ్లునట్లు సహాయపడుతుంది.
    - **పేస్:** స్టోరీలైన్‌ను చిన్నారులు అనుసరించుటకు ఆగి మాట్లాడుట చాలా సులభం.


**యేసు మరియు పేతురు నీళ్ళ మీద నడచుటయనే కథను ప్రతి ఒక్కరు చెప్పునట్లు ఇద్దరిద్దరుగా లేక చిన్న గుంపులుగా విడిపోవాలి, కానీ ఈ సమయంలో కొన్ని కథ చెప్పుటలోని పద్ధతులు కలపడం మంచిది. బైబిల్ ఏమి చెప్తుందో మరియు వారి స్వంత ఆలోచనలు లేక సూత్రములు కలపకుండా ఉండాలంటే ప్రజలు సత్యమును అనుసరించుట తప్పనిసరి.**

---


**విరామంకు ముందు కథను చెప్పుటకు ఒక వ్యక్తిని మరియు విరామం తర్వాత మరొక వ్యక్తిని ఏర్పాటుచేయండి.**




ఆత్మ విశ్వాసం



కలవరం



అపరాధ భావన




సంతోషం




మానసిక ఆందోళన




విచారం




నిరీక్షణ




విసిగిపోవుట




ఆకతాయి




భయపడుట




కోపం




ఒంటరితనం



ప్రేమలో



చింత



అసూయ

# ఇంటివద్ద చేయుటకు అప్పగించిన పని

తర్వాత తర్ఫీదు తరగతికి ముందుగా చేయుటకుగాను అప్పగించబడిన పని. లూకా 15:1–7లో ఇవ్వబడిన తప్పిపోయిన గొర్రె కథను చదవండి. దీనిని అనేకసార్లు చదవవలెను, వీలైతే విభిన్న అనువాదాల్లో చదవవలెను. సాధ్యమైతే, వర్క్‌షాప్‌కు రాకముందే ఒకరికి ఈ కథను చెప్పుటకు ప్రయత్నించండి.

**తప్పిపోయిన గొర్రెను గురించిన బైబిల్ కథ చెప్పుట (లూకా 15:1–7)**

సుంకపు గుత్తదారులు మరియు పాపులు యేసు మాటలు వినుటకొరకు చుట్టూ గుమిగూడియున్నారు. కాబట్టి పరిసయ్యులు మరియు ధర్మశాస్త్ర బోధకులు “ఈ వ్యక్తి పాపులతో స్నేహం చేస్తున్నాడని మరియు వారితో భోజనం చేయుచున్నాడని” సణుగుతున్నారు.

అప్పుడు యేసు వారికి ఈ కథను చెప్పాడు:

మీలో ఎవనికైనను 100 గొర్రెలున్నట్లైతే వాటిలో ఒకటి తప్పిపోయినయెడల మీరేమి చేస్తారు? తొంబది తొమ్మిది గొర్రెలను మందలో విడిచిపెట్టి తప్పిపోయిన గొర్రెను దొరికేంత వరకు వెదకుటకు వెళ్తావు కదా? మరియు మీరు దానిని కనుగొన్నప్పుడు ఆనందముతో దానిని మీ భుజాల మీద ఎత్తుకొని ఇంటికి తీసుకొని వెళ్తావు కదా. అప్పుడు నీవు నీ స్నేహితులను మరియు ఇరుగుపొరుగు వారిని పిలిచి “తప్పిపోయిన నా గొర్రె దొరికింది గనుక పండుగ చేసుకుందామని” చెప్తావు గదా!

యేసు చెప్పెను, “అదే విధంగా 99 మంది ప్రజలకు రక్షణ ఉన్నప్పటికి ఒక పాపి రక్షించబడితే పరలోకమందు సంతోషము ఆనందము కలుగును”.

**కథను చెప్పండి:** ఈ కథను మీరు ఎంత బాగుగా గుర్తుంచుకోగలరు? ఏ విధంగా కథను చెప్పుట ద్వారా కథ జీవం పొందుకుంటుందో ఆ పద్ధతులను వాడుతూ చిన్నారులు ఆ పద్ధతులు వాడునట్లు చేయగలవు.

# తరగతి #4
# ధ్యానములు: యేసు విధానంలో దీనిని చేయండి మార్కు 6:7-13

పాల్గొనువారికి శుభములు తెలపండి మరియు మీకు సమయం అనుకూలిస్తే, ముందురోజు వారి అనుభవాన్ని మీతో పంచుకొనునట్లు చూడండి. మనము ఆ రోజు ప్రారంభించకముందు, నేను మీతో మరొక కథను చెప్పాలనుకుంటున్నాను మరియు మనము యేసునామంలో పరిచర్య చేయుచుండగా ఆయన మన నుండి దేనిని కోరుతున్నాడో చూద్దాము.

**ప్రారంభము:** (ఒక భాగస్వామి వైపు తిరిగి పంచుకోండి)

దేవుడు మిమ్మును శక్తివంతమైన మార్గంలో మిమ్మును వాడుకునే సమయం.

లేక

మీరు ఒకటి చేయాలనుకున్నారు గానీ దానికి అవసరమైన వస్తువులు మీకు అందుబాటులో లేకపోవుట వలన మీరు విసిగిపోయిన సమయం.

**పరిచయం:**

యేసు అంతటా సంచరిస్తూ బోధిస్తూ స్వస్థపరచుచున్నాడు. ఆయన తన స్వగ్రామమైన నజరేతు అనే ఊరికి వెళ్లి అక్కడ తాను దేవుని కుమారుడైనప్పటికి ప్రజలు చాలా అల్పవిశ్వాసమును కలిగి ఉన్నారని గ్రహించాడు. అందువలన, ఆయన కేవలం అక్కడ కొన్ని అద్భుతాలను మాత్రమే చేయగలిగాడు. ఇక్కడే మనము మార్కు సువార్తలో ఈ కథ ప్రారంభించబడటం చూస్తాము.

**కథను చెప్పండి:**

యేసు తన పన్నెండుమంది శిష్యులను పిలిచి వారిని ఇద్దరిద్దరుగా పంపుట ప్రారంభించాడు. వారు శత్రువును ఎదుర్కొనుటకు మరియు దురాత్మలను పారద్రోలుటకు ఆయన తన శక్తిని మరియు అధికారము ఇచ్చియున్నాడు. యేసు వారికి ఈ సూచనలను ఇచ్చియున్నాడు: మీతో ఏమియు తీసుకొనిపోవద్దు – ఎక్కువ ఆహారం, ధనము మరియు దుస్తులని తీసుకెళ్లవద్దు. మీతో మీరు ఒక కర్రను, చెప్పులను మరియు ఒక దుప్పటిని తీసుకెళ్లమని వారితో చెప్పెను.

"మీరెక్కడికి వెళ్ళినను," యేసు చెప్పెను, "మీరు ఆ పట్టణము విడుచువరకు ఆ ఇంటిలోనే బస చేయండి. కానీ మిమ్మును ఎవరైనా ఆహ్వానించని యెడల లేక మీరు చెప్పునది విననియెడల, మీరు అక్కడ నుండి వెళ్లుచుండగా మీ కాలి దుమ్మును అక్కడే దులిపి వెళ్లుము అది వారిని హెచ్చరించును".

కాబట్టి శిష్యులు బయటికి వెళ్లినప్పుడు, ప్రతి ఒక్కరికీ పాప క్షమాపణ పొందమని చెప్పుచుండిరి. వారు దేవుని వైపు తిరిగిన యెడల వారి జీవితాలు మారిపోవును. మరియు వారు అనేక దయ్యములను వెళ్ళగొట్టిరి మరియు అనేకమంది రోగులను నూనె రాసి ప్రార్థించగా వారు స్వస్థతనొందిరి.

**తిరిగి చెప్పండి:**

త్రాడు/తీగను వాడుట ద్వారా మోటార్ శబ్దం ఆక్టివిటీని చేయండి మరియు త్రాడును పట్టుకొని వెళ్తుండగా ఆగుము అని చెప్పినప్పుడు ఆ త్రాడు ముడిని పట్టుకున్న వ్యక్తి కథలోని తర్వాత భాగాన్ని చెప్పాలి.

**ప్రశ్నలను కనుగొనుట:**

- కథను గురించి నీవేమీ ఇష్టపడుతున్నావు?
- కథలో నీవు ఇంతకు ముందు వినని క్రొత్త విషయమును ఏమైనా విన్నావా?
- శిష్యులు దేనిని తీసుకొనకూడదు?
- వారు దేనిని కలిగియున్నారు?
- ఈ కథలో జరిగిన దేనిని గురించి నీవు ఆశ్చర్యపడుచున్నావు?
- దేవుని పనిని నీవు చేయవలసి వచ్చినప్పుడు నీవు దేని మీద ఆధారపడుతున్నావు లేక దేనిని గురించి ఆలోచిస్తున్నావు?
- దేవుడు నిన్ను ఆయన పరిచర్య చేయాలని ఎలా నిన్ను ఈ కథ ద్వారా బలపరుస్తున్నాడు?

**స్పందన ప్రశ్నలు:**

- ఇప్పుడు నీవు ఈ కథను వినిన తర్వాత పరిశుద్ధాత్ముడు నిన్ను ఏమని అడుగుతున్నాడు?
- నీమీద కాక ఎక్కడ నీవు దేవుని మీద ఆధారపడవలెనని దేవుడు నిన్ను కోరుతున్నాడు?

# తరగతి #5
# కథను మరలా చెప్పండి

లేఖన ఖచ్చితత్వమునకు మరియు ఏదైనా స్పష్టత కొరకు ఇప్పుడు ప్రజలు తిరిగి మరలా కథను చెప్పుట ప్రాముఖ్యమైనది. ఒక మార్గమేదనగా పాల్గొనువారు బైబిల్‌ను కలిగియుండి, వారు దానిని తెరచి మరలా లేఖనములను చదువునట్లు చూడవలెను. ఒకరు ఈ స్టోరీని చదువుతుండగా ఇది జరుగవచ్చును లేక నాయకుడు ప్రశ్నలు వేయుచుండగా వాక్యమును చూస్తూ ప్రతి ఒక్కరు జవాబు ఇవ్వవచ్చును. చిన్నారులను కథలోనికి నడిపించునట్లు ఇది బృందమంతటిని పనిచేయునట్లు సహాయపడుతుంది. ఇది కథను ఇతరులకు మరలా చెప్పుటకు చాలా సహాయపడుతుంది.

ప్రతి సంస్కృతిలో సార్వత్రికములు నివసించుచున్నాయని ఎవరు గుర్తుంచుకుంటారు? (మనకు చెందిన వస్తువులు, ఆటలు, సంగీతం, కళలు మరియు కథలు) మనము కథను తిరిగి చెప్పునప్పుడు వీటిని వాడవచ్చును. ప్రత్యేకంగా చిన్నారులకు, వారేమి చేయుచున్నారనే విషయంపై దృష్టినుంచుటకు ఆటలు పనికి వస్తాయి. మనము మన చుట్టూ దొరికే కొన్ని వస్తువులను ఉపయోగించి కొన్ని సులభమైన **ఆటలను** ఆడవచ్చు.

**యేసు మరియు పేతురు నీళ్ల మీద నడచిన కథను తిరిగి చెప్పుటలో ఒక గుంపు ఆట ఆడునట్లు ఉపయోగించుకొనవలెను. క్రింద ఇవ్వబడిన సార్వత్రికములలో నుండి తర్వాత ప్రతి గుంపుకు ఒక ఆక్టివిటిని కేటాయించండి. ముగింపులో దీనిని చూపించునట్లు బృందములకు సరిపడు సమయాన్ని ఉంచండి.**

**ఆటలు**

- **బీచ్ బాల్:** బైబిల్‌స్టోరీ కొరకు ఖచ్చితమైన మూల ప్రశ్నలు ఒక మార్కర్‌తో బీచ్‌బాల్ మీద వ్రాయండి. ఎక్కడైతే చిన్నారులు బాల్‌ను పట్టుకుంటారో ఆ ప్రశ్నకు వారు సమాధానం చెప్పాలి. 29వ పేజీలో ఉన్న సాధ్యమైన ముఖ్యమైన ప్రశ్నలను ఉపయోగించండి.
- **గుండ్రని టాస్:** ఒక బాల్ లేక ఇతర మెత్తని వస్తువును చిన్న గుంపులో దొర్లించండి మరియు దొర్లించబడిన బాల్ తాకిన వ్యక్తి బైబిల్ కథలోని తరువాత జరుగబోయే విషయాన్ని వివరించవలెను. బూరను ఉపయోగించి ఆడుట చాలా ఉత్తేజంగా ఉంటుంది.
- **టైమర్:** గడియారాన్ని ఉపయోగించి ఒకరు సమయాన్ని లెక్కించండి లేక ఎగ్ టైమర్‌ను ఉపయోగించి చిన్న గుంపు బైబిల్ కథను ఇవ్వబడిన సమయంలో ముగించారా లేదా అనే విషయాన్ని గ్రహించాలి.
- **మీరు ముడి వేయండి:** 5 గజాల పొడవుగల త్రాడును తీసుకొని వృత్తరములో చుట్టవలెను. చిన్నారులు ఆ త్రాడును పట్టుకోనివ్వవలెను. మీరు ఆజ్ఞాపించుచుండగా చిన్నారులు ఆ త్రాడును సవ్య దిశలో తిప్పుచుండగా మీరు ఆపుము అని చెప్పగానే ఎవరు చేతిలో ముడి ఉన్నదో వారు బైబిల్ కథకు సంబంధించిన ప్రశ్నకు జవాబు చెప్పవలెను లేక కథలో తర్వాత ఏమి జరుగుతుందనే విషయమును చెప్పవలెను.
- **స్టోరీ కార్డులు:** వేర్వేరు కాగితాల మీద కథలోని భాగములను వేర్వేరుగా వ్రాయండి. తరగతిలో ఒక్కొక్క దానిని ఒక్కొక్కరికి ఇచ్చి చిన్నారులు దానిని కథ క్రమంలో ఉండునట్లు చేయుటకు సహాయపడండి. మీరు వారికి కొంత సమయాన్నిచ్చి ఆ సమయంలోగా ముగించునట్లు చూడండి మరియు వాటిని రెండు రెండు కాగితాల మీద వ్రాసి ఇతర గుంపులు కూడా చేయునట్లు చూడండి.
- **మ్యూజికల్ చెయిర్స్:** గుంపులో ఎంతమంది ఉన్నారో అంతకంటే ఒక కుర్చీని తగ్గించి కుర్చీలను వృత్తాకారంలో పెట్టండి. మ్యూజిక్ వస్తుండగా, ప్రజలు వృత్తము చుట్టూ తిరుగవలెను. మ్యూజిక్ ఆపినప్పుడు అందరూ కుర్చీల్లో కూర్చొనవలెను. వారిలో నిలబడిన వారు కథలోని తర్వాత భాగాన్ని చెప్పవలెను. కథ తిరిగి చెప్పబడునంత వరకు దీనిని కొనసాగించండి.
- **పాచిక ఆట:** ప్రతి చిన్న గుంపు వృత్తాకారంలో కూర్చొనగా వారికి డైస్ ఇవ్వబడును. మొదటి వ్యక్తి డైస్ వేయగా 2,3,4 లేక 5 వచ్చిన యెడల, ఆ వ్యక్తి ఆ కథలో జరిగిన మొదటి సంఘటనను చెప్పాలి. ఒకవేళ వారు పాచిక వేసినప్పుడు 1 వచ్చినట్లైతే, వారు పక్కకు తప్పుకొని తర్వాత వ్యక్తి జరిగిన దానిని పంచుకొనవలెను. ఒకవేళ వారు వేసినప్పుడు 6 వచ్చినట్లైతే వ్యతిరేక దిశలో వెళ్తారు అనగా ఆ కథలో జరిగిన దానిని వ్యతిరేక దిశలో ఉన్న వ్యక్తి పంచుకొనవలెను. కథ యంతయు తిరిగి చెప్పబడునట్లు ఒకరి తర్వాత ఒకరు దీనిని చేయవలెను.

కళ

- **గ్రాఫిటి వాల్:** గుంపుగా చిన్నారులు కథలు చెప్పే మాటలు వ్రాయునట్లు లేక చిత్రాలు గీయునట్లు చూడవలెను.
- **వ్యక్తిగత డ్రాయింగ్:** చిన్నారులు వారు ఎక్కువగా ఇష్టపడే చిత్రంలోని ఒక భాగమును రంగు వేయవలెను.
- **టి-షర్ట్ డిజైన్:** కథలోని ప్రముఖ విషయాన్ని తెలియజేయు సన్నివేశాన్ని టి-షర్ట్ ముందు భాగంలో పిల్లలు గీయవలెను.
- **పైప్ క్లీనర్లు మరియు ఆడుకునే బంకమట్టి:** కథను తిరిగి చెప్పబడునట్లు అందుబాటులో ఉన్న వస్తువులతో వీటిని కట్టుట.
- **బిల్ బోర్డు:** కథను రోడ్ ప్రక్కన ఉండే బిల్‌బోర్డువలె డిజైన్ చేయండి లేక మీరు దానితో ఏ అనుసంధానం కలిగియున్నారో అలా డిజైన్ చేయండి.
- **పిక్షనరీ:** కథలోని విభిన్న భాగములను పంచవలెను మరియు ఇతరులు దానిని గుర్తించేంతవరకు ఆ వ్యక్తి ఆ బొమ్మను గీయవలెను.

నాటకం

- **దానిని నటించుము:** గుంపులోని చిన్నారులకు కథలోని విభిన్న భాగములను కేటాయించండి. వాటిని అభ్యసించి గుంపులోని మిగతా వారికి దానిని నటించి చూపవలెను.
- **చిన్నారుల స్టోరీ బోర్డులు:** విభిన్న ఫ్లాన్నెల్ బోర్డులను ఉపయోగించి స్టోరీబోర్డు మీద బొమ్మలను అతికించి కథను తిరిగి చెప్పవలెను.
- **షరాడ్స్:** మాటలను ఉపయోగించకుండా, చిన్నారులు విభిన్న సన్నివేశాలను నటించుచుండగా ప్రేక్షకులు వారు ఏ పాత్రను నటిస్తున్నారనే విషయాన్ని గుర్తించాలి.
- **బైబిల్ కథను తిరిగి చదివి** కథ అంతటిలో అనేకసార్లు వాడబడుతున్న మాటలు లేక వాక్యములను విభిన్నమైన శబ్ద ప్రభావాలను ఉపయోగించవలెను.
- **వస్తువు(లు):** (అనగా: స్కార్ఫ్, రోప్): కథను చెప్పుటకు ఎన్నిసార్లు ఆ వస్తువు వాడతారో చూడండి. ప్రతి గుంపుకు 3 విభిన్న వస్తువులను యాదృచ్ఛికంగా తీసి కథను తిరిగి చెప్పడానికి ఇవ్వవచ్చు.
- **కదలికలు:** కథలోని భాగములను వివరించుటకు విభిన్న కదలికలను వాడండి. కథలోని సన్నివేశాల క్రమమును బట్టి చిన్న గుంపులోని ప్రతి చిన్నారికి ఒక్కొక్క కదలికను కేటాయించండి.
- **హ్యూమన్ స్లయిడ్ షో:** ఒక వస్త్రాన్ని కర్టెన్‌గా వాడునట్లు ఉపయోగించండి. ఇద్దరు చిన్నారులు దానిని పట్టుకొని మీరు వారికి చెప్పినప్పుడు దానిని వారు వదిలేయాలి. కథలోని వ్యక్తులుగా నటించుటకు అనేకమంది చిన్నారులను ఎన్నుకోండి. కథలోని ప్రతి భాగమునకు కర్టెన్ పట్టుకొని ఉన్నప్పుడు చిన్నారులు ఆ కథలోని వ్యక్తులుగా ఒక బొమ్మలాగా లేక ఒక పెయింటింగ్ వలె నిలబడునట్లు చూడండి. వారు ఇంకనూ ఖచ్చితంగా నిలబడవలెను మరియు గుంపులోని వారంతా చూచునట్లు కర్టెన్‌ను క్రింద పడేయవలెను. మీరు కథను చెప్పుచుండగా ప్రతి సన్నివేశం మారుతూ ఉంటుంది.
- **తోలుబొమ్మలు:** సాక్స్, పేపర్ ప్లేట్స్, పేపర్ కాప్స్ మరియు కర్రల వంటి సులభమైన వస్తువులను ఉపయోగించి కథను తిరిగి చెప్పుటకు తోలుబొమ్మలుగా తయారుచేయండి.

సంగీతం

- **రాప్ పునర్విమర్శ:** చిన్నారులంతా కథలోని ప్రధాన సన్నివేశాలను తెలియజేయునట్లు ఒక రాప్‌ను తయారుచేయునట్లు చూడండి.
- **తెలిసిన పాటలో క్రొత్త పదాలను చేర్చుట:** సులభమైన పాటను ఎన్నుకొనుమని చిన్నారులకు చెప్పి ఆ మాటలను బైబిల్ కథలోని మాటలుగా మార్చునట్లు చూడండి.
- **లయ:** చిన్న గుంపును లయ ప్రకారం కథను చెప్పునట్లు ఒక బీట్‌తో రమ్మని చెప్పండి.
- **నృత్యం:** కథను చెప్పే నృత్యాన్ని సృష్టించండి. దానికి ఒక నేపథ్య సంగీతాన్ని ఉంచండి.

వ్రాయుట

- **కథల పుస్తకాలు:** చిన్నారుల ద్వారా చిత్రాలు లేక మాటలను ఉపయోగించి ఒక కథల పుస్తకం (బొమ్మల) రూపంలో కథను తిరిగి చెప్పుట.
- **వ్రాయుట:** చిన్నారులు కథలో ఉన్న దానిని మరియు అది వారి జీవితాలకు ఎలా అన్వయించుకోవాలనే విషయాల్ని వ్రాయుటకు అవకాశం ఇవ్వబడుతుంది.
- **టాప్ టెన్:** కథలోని మొదటి టాప్ టెన్ సంఘటనలను వ్యక్తిగతంగా లేక బృందములుగా కలిసి వ్రాయునట్లు చూడండి.
- **తరువాత ఏమిటి:** దేవుడు చిన్నారులు వినిన దానితో ఏమి చేయవలెనో వ్రాయునట్లు ప్రతి చిన్నారికి అవకాశం ఇవ్వండి.
- **పోల్చుకొనుట:** చిన్నారులను చెప్పబడిన కథలోనుండి ఒక వ్యక్తిని తీసుకోమని చెప్పండి. ఆ వ్యక్తులతో వారు విభిన్నంగా ఉన్నారా లేక ఒకే విధంగా ఉన్నారా అని పోల్చుకునే విషయాలను చార్ట్ మీద గీయమని ప్రోత్సహించండి.

# తరగతి #6
# తప్పి పోయిన గొర్రె

తప్పిపోయిన గొర్రె కథను ప్రతి ఒక్కరూ ఎలా చదివారు? మీరు ఆ కథను ఇతరులకు ఎలా చెప్పగలిగారు? మీరు దీనిని చేసినట్లైతే ఏమి జరిగిందో చెప్పగలరా?

ఈ తరగతిలో తప్పిపోయిన గొర్రె అను పాఠమును బోధించుట కొరకు సిద్ధపడే ప్రక్రియ ద్వారా మేము మరలా వెనక్కి చూడబోతున్నాము. ఒక్కొక్క గుంపులో ముగ్గురు లేక నలుగురితో చిన్న గుంపులుగా చేయండి.

మీ గుంపులో కొన్ని నిమిషాలు తీసుకొని మీ కొరకు మరియు మీరు కథ చెప్పబోయే చిన్నారుల కొరకు **ప్రార్థించండి.** (5 నిమిషాలు).

ప్రతి గుంపులోనుండి ఇద్దరు బైబిల్స్ నుండి కథను బిగ్గరగా **చదువునట్లు** కేటాయించండి. (5 నిమిషాలు)

మీ గుంపుల్లో, **ప్రారంభ** కార్యక్రమమును లేక మీ పాఠాన్ని ప్రశ్నలతో ప్రారంభించవచ్చు. తరగతియంతటికీ మీరు పంచుకొనగలిగేది ఏది? (10 నిమిషాలు)

మీరు కథ చెప్పుటకు ముందు చిన్నారులకు ఏ **పరిచయాలు** ప్రాముఖ్యమైనవి? (10 నిమిషాలు)

ప్రతి వ్యక్తి ఎంత బాగుగా కథ **చెప్పగలిగితే** అంతగా వారిని చెప్పనివ్వండి. (10 నిమిషాలు)

ఈ కథతో బాగుగా పనిచెయు తిరిగి చెప్పే ప్రక్రియ ఏది? గుంపుగా మీరు చేయగలిగే ఒక దానిని మీరు ఎన్నుకోండి. (10 నిమిషాలు)

# తరగతి #7
# ప్రశ్నలను కనుగొనుట మరియు స్పందించుట

కథలు చెప్పే ప్రక్రియలో ప్రశ్నలు అడుగుట మరియు చర్చలు ప్రారంభమగుట అనునది చాలా క్లిష్టమైనది! కేవలం సమాచారాన్ని తెలుసుకొనుట ప్రాముఖ్యమైన విషయం కాదు. కథలోని వాస్తవాలను తెలుసుకొని దానిని బట్టి వారెలా భావిస్తున్నారనే విషయాన్ని జ్ఞాపకం చేసుకొని ఒక నాయకుడు గుంపును నడిపించవలెను. ఇది చేయుటద్వారా పరిశుద్ధాత్మ దేవుని పనిచేయునట్లు చేసి ఒక వ్యక్తి జీవితాన్ని మార్చి వారు ఎక్కువగా యేసుక్రీస్తువలె మారునట్లు చేయును. యేసు తానే ప్రజలను లోతైన అవగాహనలోనికి కదిలించునట్లు మరియు హృదయమును మార్చునట్లు ఎల్లప్పుడు ప్రశ్నలడుగును. చర్చలు జరిగించుట వలన బైబిల్‌లోని నిధిని కనుగొనునట్లు మరియు బైబిల్ వారి హృదయములోకి వెళ్ళునట్లు సహాయపడును.

మీరు ప్రశ్నలు అడుగుతుండగా, ప్రజలు తమ విషయంలో దేవుని సత్యములను కనుగొనుట ప్రారంభిస్తారు; ఇది కేవలం వారికి చెప్పినందుకు కాదు. అది అప్పుడు వారి హృదయాల్లోకి మరియు జీవితాల్లోకి చొచ్చుకొని పోతుంది. **ఇది కేవలం మీకు తెలిసిన దానిని బట్టి కాదు – వారి కొరకు దేవుని గురించి వారు కనుగొనిన సత్యములను బట్టియే! ప్రశ్నలను కనుగొనుటలో** పరస్పర చర్చ ఈ క్రింది అంశములపై నిర్మించ బడుతుంది:

- **తల (వాస్తవాలు)** ఈ ప్రశ్నలు మనము కథలో **"యేమి"** జరిగినదో దానిని జ్ఞాపకముంచుకొనుటకు సహాయపడతాయి.
- **హృదయం (భావనలు) "అయితే ఏమిటి"** లేక **"ఎందుకు"** అను ప్రశ్నలకు విభిన్న భావాలను అనుభవించునట్లు ప్రజలను అనుమతించుటకు గుర్తించదగిన సమయాన్ని గడపండి. ప్రజల స్పందనలలోనికి లోతుగా వెల్లునట్లు పరిశుద్ధాత్మను అనుసరిస్తూ ఆయన నడిపింపును అనుమతించండి. మొదటి స్పందనను బట్టి ఎల్లప్పుడు తృప్తిపడకండి.

ప్రతి వ్యక్తి వ్యక్తిగత స్పందనను ఇచ్చునట్లు కొన్ని **స్పందన ప్రశ్నలతో** చర్చ ముగించబడుతుంది. మీ గుంపులో పరిశుద్ధాత్ముడు చూపిస్తూ ప్రతి ఒక్కరితో మాట్లాడును. ఇది ప్రతి ఒక్కరికి విభిన్నంగా ఉండవచ్చు. పరిశుద్ధాత్ముడు పనిచేయుచున్నాడు గనుక ఇది చాలా మంచిది.

కొన్నిసార్లు మీరు ప్రత్యేకమైన అంశాన్ని లేక విషయాన్ని బైబిల్ కథలోని కథ చెప్పే పద్ధతిని ఉపయోగించి మాట్లాడవచ్చు. కొన్ని ప్రశ్నలు ఈ పద్ధతిలో నడిపించుట మంచిదే కానీ ఖచ్చితంగా అదే జవాబు రావాలని బలవంత పరచకూడదు. పునర్విమర్శ – ఫాలో అప్ అనునది చాలా ప్రాముఖ్యమైనది. దేవుడు చెప్పిన దానిని ప్రతి వ్యక్తి ఎంతగా విధేయత చూపుతున్నారనే గమనించవలెను. ఈ ప్రశ్నలు క్రింద ఇవ్వబడిన విషయాలతో ఉంటాయి:

- **చేతులు (సూత్ర ప్రాయం) – "ఏమిటి ఇప్పుడు"**

**పేజీ 29–30లో మాదిరి ప్రశ్నలు కనుగొనగలము.** ఈ క్రింది ప్రశ్నలతో ప్రారంభించి ఇతర ప్రశ్నలను మీ పాఠమును సిద్ధపడుటకు ఉపయోగించవచ్చును. **ఇవి పాటించుటకు ఉపయోగించవలసిన ప్రశ్నల జాబితా కాదు కానీ ఒక వ్యక్తి హృదయం మరియు జీవితంలో పరిశుద్ధాత్ముడు ఏమి చేయాలని కోరుతున్నాడో దానిని కనుగొనుటయే.**

**సాధ్యమైన ప్రముఖ ప్రశ్నలు:**

- కథ చెప్పుచుండగా మీరు దేనిని గురించి ఆశ్చర్యపడ్డారు? (తల/హృదయం)
- కథలో మీకు నిజంగా ఇష్టమైన భాగము ఏది? ఇందులో మీరు దేనిని ఇష్టపడుతున్నారు? (తల)
- అందులో ఏదైనా అర్థం చేసుకొనుటకు కష్టంగా ఉందా? (తల)
- ప్రజలు ఎటువంటి ఎంపికలు తీసుకున్నారు? వారు ఇంకా ఏమి చేయగలిగేవారు? వారు చేసిన ఎంపికల ద్వారా ఏమి జరిగింది? (తల)
- నేను దేవుని గురించి నేర్చుకొనినదేమనగా... నీవెంతగా దేవునిని ప్రేమిస్తున్నావు మరియు ఆయన కొరకు ఎలా (సేవిస్తున్నావు) జీవిస్తున్నావనే విషయంలో ఎటువంటి బేధం కలిగింది?
- నీవు దేవుని ఈ విధంగా తెలుసుకోవాలని ఇష్టపడుతున్నావు? దేవుడు మీకు సహాయపడవలసిన అవసరత కలిగియుండునట్లు ఏదైనా నీ జీవితంలో ఇప్పుడు జరుగుతుందా? (హృదయం)
- ఈ రోజు కథను బట్టి దేవుడు మిమ్మును ఏమి చేయమని కోరుతున్నాడు? (చేయి)

**దృఢపరచవలసిన అంశములు:**

- కొన్ని ప్రారంభ ప్రశ్నలను కాకుండా, మీరు ఒక సరియైన ప్రశ్న కొరకు చూచుట లేదు. తెరువబడిన – మూయబడిన ప్రశ్నను అడిగిన తర్వాత, అనేకమంది ప్రజలు స్పందించునట్లు అనుమతించండి. జ్ఞాపకముంచుకోండి, ప్రతిఒక్కరి స్పందనలను బట్టి మనము నేర్చుకొనుట మరియు ప్రత్యక్షత కొరకు చూస్తున్నాము.
- కొన్ని స్పందనలకు మేము ఇతర పరిశోధక ప్రశ్నలతో కొనసాగించాలనుకుంటున్నాము. మొదటి స్పందనలనుండి పరిశుద్ధాత్మ దేవుడు ఏమి ప్రత్యక్షతపరచునో చూద్దాము. “ఈ విధంగా ఆలోచించుటకు మిమ్మల్ని పురికొల్పినది ఏది?” లేక “ఇది మీకెందుకు ప్రాముఖ్యమైనది?” వంటి ప్రశ్నలను అడగండి. ప్రజలు అభిప్రాయాలు పంచుకొనునట్లు అనుకుల వాతావరణాన్ని కల్పించండి.
- నాయకునిగా మీరు ప్రశ్నను అడిగినప్పుడు దానిని బృంద సమాలోచనకు వదిలిపెట్టండి. కొన్నిసార్లు నాయకుడు మొదటి స్పందన ఇచ్చినప్పుడు, చర్చ ముగించబడుతుంది. దీనిని తిరిగి బృందమునకు అప్పగించినప్పుడు బృందము ఆలోచించి ముందుకు నడిపించునట్లు అనుమతించండి.
- మీరు ఒక ప్రశ్నను అడిగినప్పుడు మీరు మరియు మీ బృందముకు సమాధానము లేనప్పుడు చిన్నారులు ఇది మంచి ప్రశ్న అని తెలుసుకొనునట్లుచేసి మీరు ఇంటికి వెళ్ళి దానికి జవాబును కనుగొనవలెననే అవసరత ఉన్నదని తెలియజేయండి.

**పాల్గొనువారు 3–4 మంది వ్యక్తులతో గుంపులుగా చేరునట్లు చూడండి. నీటి మీద నడచిన యేసు మరియు పేతురు కథను ఒక వ్యక్తి చెప్పునట్లు చూడండి. బృందముగా ఈ క్రింది ప్రశ్నలతో వచ్చి అభ్యాసం చేయునట్లు చూడండి:**

- **3 తలకు సంబంధించిన ప్రశ్నలు**
- **5 హృదయానికి సంబంధించిన ప్రశ్నలు**
- **2 చేతికి/స్పందనకు సంబంధించిన ప్రశ్నలు**

**ఇప్పుడు గుంపులు కలిసివచ్చి అభ్యాసంతో చర్చించుకునే సమయం. ప్రతి గుంపు వారిలో ఒకరిని నాయకునిగా ఎంచుకోవాలి. పైన ఇవ్వబడిన ప్రధాన ప్రశ్నలను ఉపయోగించి లేక వారు తయారుచేసుకొనిన ప్రశ్నలతో, నాయకుడు వారి చిన్న గుంపుతో చర్చను సదుపాయ పరచవలెను.**

# కనుగొను మరియు స్పందించే ప్రశ్నలు

## కనుగొను ప్రశ్నలు – తల (వాస్తవాలు)

- నా లక్ష్యమేదనగా కథలోని విషయాన్ని అర్థం చేసుకొనుటయే.
- ఈ కథ దేనిగురించి చెప్పండి? ఈ కథలో ఏమి జరిగింది?
- ఆయన వాక్యము ద్వారా నేను దేవునిని తెలుసుకొనగోరుచున్నాను.

a. కథ చెప్పబడుతుండగా నీవేమీ ఊహించుకుంటున్నావు? మీరు ఏవిధంగా భావించునట్లు చేసింది?
b. నీవు అక్కడ ఉండినట్లు ఊహించగలవా? కథ చెప్పబడుచుండగా నీవేమీ విన్నావు?/చూసావు?/భావించగలిగావు?
c. ఈ కథలో మీ ముందు ఏమి కనపడుతుంది?
d. ఈ కథలో యేసు/దేవుడు దేనిని బోధిస్తున్నాడు?
e. ఇంతకు ముందు కథల్లో దేవుడు దీనిని చేసినట్లు మీరు చూసియున్నారా?
f. మీ గత కథలు ఈ కథద్వారా మీకు జ్ఞాపకం వచ్చాయా? మీరెటువంటి అనుసంధానాలను కలిగియున్నారు?
g. మన ఇతర ఏ కథలు వీటిని గురించి మాట్లాడుతున్నాయి: ______________________________?
h. అర్థం చేసికొనుటకు ఏదైనా కష్టంగా లేక ప్రయాసతో కూడినదైయున్నదా?
i. ప్రజలతో యేసు/దేవునితో గల సంబంధాన్ని ఈ కథ ఏలాగు వివరిస్తుంది?
j. ఈ కథ నుండి యేసు/దేవునితో__________________ సంబంధాన్ని గురించి మనము ఏమి నేర్చుకున్నావు?
k. ఈ కథలో దేవుడు/యేసు ప్రజలకు ఎలా స్పందించారు? ఇది మనకు ఏమి చూపిస్తుంది?
l. ....... జరిగినప్పుడు దేవుడు/యేసు ఎలా స్పందించారు?
m. ప్రజలెలా స్పందించారు.......?
n. దేవుడు/యేసు ఎలా స్పందించారు.......?
o. దేవుడు/యేసు ఈ సంఘటనలో బోధించి చూపించినది ఏమిటి?
p. ఈ రోజు మీరు ....... గురించి ఏమి నేర్చుకున్నారు?
   - దేవుడు?
   - యేసు?
   - ఈ కథ?
   - యేసును వెంబడించుట అనగా మీ అర్థమేమి?
   - మీరు?

q. యేసు/దేవుడు ఎలా ఉన్నారని మీరు నేర్చుకున్నారు?
r. ప్రజలు ఎటువంటి ఎంపికలను చేసుకున్నారు? వారు ఇంకనూ ఏమేమి చేసియుండవచ్చును? వారు తీసుకున్న ఎంపికలను బట్టి ఏమి జరిగింది?
s. నమ్మకాల్లో, వైఖరులలో లేక ప్రవర్తనల్లో ఈ కథ ద్వారా ఎవరైనా మార్పును అనుభవించారా?
t. ఈ కథద్వారా యేసు/దేవుని గురించి నీవేమి _________________ గుర్తించావు?
u. యేసు/దేవుని అనుసరించుటలో నీవు ఎదుర్కొన్న _________________ కష్టం ఏమిటి?
v. ఈ కథలో గుణ లక్షణములు ఒకే విధంగా లేక భిన్నంగా ఎలా ఉన్నాయి?
w. మన పరిస్థితి ఏ విధంగా ఉన్నది?

## కనుగొను ప్రశ్నలు - హృదయ (భావనలు):

- కథ నా హృదయంలోనికి చొచ్చుకొని పోవునట్లు ఉద్రేకపరంగా మరియు ఆత్మీయంగా కథకు అనుసంధానమగుటయే నా లక్ష్యం. ఈ కథ నా జీవితమునకు ఎలా సంబంధించియున్నది?
- ఈ కథ ఎందుకు ప్రాముఖ్యమైనది? నాకెందుకు ప్రాముఖ్యమైనది?
- దేవుని వాక్యము ద్వారా నేను దేవునిని ప్రేమించుచున్నాను.

a. ఈ కథలో నీవు దేనిని ఇష్టపడుచున్నావు? మీకు నచ్చనిది ఏదైనా ఉన్నదా?
b. మీకు ఈ కథలో ఏది సవాలుగా నిలిచింది?
c. ఈ రోజు కథలో మీకు చాలా ప్రాముఖ్యమైన భాగం ఏమిటి?
d. మీరు కథను వినుచుండగా మీకేమి భావనలు కలుగుచున్నవి?..... అయితే మీరేలా భావించి ఉండేవారు?
e. మీరు కథను వినుచుండగా మీరేమి ఊహించుకున్నారు?
f. మీకు కథ చెప్పబడుచుండగా మీరే విషయంలో ఆశ్చర్యపడ్డారు?
   - మీరెటువంటి ఉద్రేకములను కలిగియున్నారు?
   - ఏ భావాలు మిమ్మల్ని పురికొల్పాయి?
   - అది ఎలా ఉంటుందని మీరు అనుకుంటున్నారు....?
g. ఈ కథలో ________________________ హృదయంలో మరియు పరిచర్యలో ఏమి జరుగుతుందని నీవు అనుకుంటున్నావు?
h. ఈ రోజు కథలో మిమ్మల్ని ఆశ్చర్యపరచినది ఏది?
i. ఈ రోజు కథలో నీవు ఎక్కువగా ఏ వ్యక్తికి సంబంధించిన వానిగా పోల్చుచున్నావు?
j. దేవునికి/యేసుకు ప్రాముఖ్యమైనది ఏదని నీవు అనుకుంటున్నావు? గుణ లక్షణమునకు?
k. మనము కూడా ___________________ వలె ఈ విధానంలో ఉన్నాము? ఏయే విధానంలో మనము విభిన్నంగా ఉన్నాము?
l. కథను వినిన తర్వాత, నిన్ను నీవు చూచుకునే విధానం ఎలా మారింది?
m. దేవుడు నిన్నెప్పుడైనా ఉపయోగించాడా?
n. నీవు ______________ ఎందుకు ఊహించుకుంటున్నావు?
o. బైబిల్లో దేవుడు ఈ కథను ఎందుకు పెట్టాడని నీవు అనుకుంటున్నావు?
p. దేవుడు/యేసును గురించి ఇప్పుడు నీవెలా భావిస్తున్నావు?
q. ఈ రోజు ఎన్నడూ నీవు గుర్తించనిది ఏది?
r. ఈ రోజు నీవు వినిన ఆసక్తికరమైన విషయం ఏది?
s. ఈ కథ నీపై ఎలాంటి సవాలు విసిరింది లేక ఎలా ప్రోత్సాహపరిచింది?

## స్పందన ప్రశ్నలు - చేతులు (క్రియ)

- నా లక్ష్యమేదనగా కథలోనుండి నేను నేర్చుకొనిన దానికి స్పందించుటకు మరియు అన్వయించుటకు పరిశుద్ధాత్మ నడిపింపును వెదకుటయే. నా జీవితమునకు ఈ కథను ఎలా అన్వయించుకొనగలను?
- నేను కథలోనుండి నేర్చుకొనిన దానిని నిర్దిష్టంగా ఏమి చేయమని దేవుడు నన్ను కోరుతున్నాడు?
- ఆయన వాక్యము నుండి నేను దేనినైతే నేర్చుకున్నానో దానికి విధేయత చూపుతూ దేవుని సేవించాలని ఆశించుచున్నాను.

a. మీ జీవితంలో ఖచ్చితంగా మార్చుకొనవలసిన దానిని గురించి మిమ్మును ఆలోచించునట్లు చేసినది ఈరోజు మీరేది విన్నారు?
b. ఈ రోజు మీరు నేర్చుకున్న దానిని గురించి, దేవుడు/యేసు/పరిశుద్ధాత్ముడు మీతో ఏమి చేయమని మాట్లాడినట్లు భావించుచున్నారు?
c. దేవుడు/యేసు/పరిశుద్ధాత్ముడు మీతో ఏమి మాట్లాడుతున్నాడని భావిస్తున్నారు?
d. ఈ రోజు కథ వలన మీరు దేనిని విభిన్నంగా చేయవలెను? దేవుని ప్రేమించుటలో మరియు సేవించుటలో ఇది ఎటువంటి తేడాలు కలిగిస్తున్నది?
e. ఈ కథ నుండి యేసు అనుచరునిగా ఉండునట్లు మనం దేనిని నేర్చుకొనియున్నాము? మనము ఈ ఆలోచనను ఎప్పుడు ఆచరణలో పెట్టగలము?
f. ఈ రోజు దేవుడు/యేసుకు ఎలా స్పందించగలము?
g. ఈ కథ వినిన తరువాత నీవేల విభిన్నంగా జీవించగలవు?
h. నీవు దేవునిని ఈ విధంగా తెలుసుకోవాలనుకుంటున్నవా? దేవుడు/యేసు/పరిశుద్ధాత్ముడు మీ జీవితంలో సహాయపడే విషయం ఏదైనా ఇప్పుడు జరుగుతుందా?

i. ఈ వారంలో ఈ కథను నీవు ఎవరితో పంచుకుంటున్నావు?

j. దేవుని కథలో నీవు కూడా ఒక భాగంగా ఉండాలని దేవుడు కోరుకుంటున్నట్లు నీవేల ఆలోచిస్తున్నావు?

**కథపై ప్రజలు కలిగియున్న దృష్టి:**

చిన్నారులు ఈ కథకు చెందని అంశములనుకాక ఇతరమైన మాటలు మాట్లాడుతున్నట్లైతే ఏమి జరుగుతుంది? వారి వద్దనుండి జవాబులు పొందుటకు తిరిగి కథ వద్దకు వారిని నడిపించండి. దానిని గురించి కథ ఏమి చెప్తుంది? మనము తిరిగి వెనక్కి వెళ్ళి చూద్దాము.

- **ట్యాంజెంట్స్ (ఆలోచనకు పూర్తి భిన్నంగా వెళ్లుట):** కొంతమంది ప్రజల దృష్టి మరల్చబడుతుంది మరియు అంశముల నుండి ప్రక్కకు వెళ్తారు. ఇది జరిగినప్పుడు ఇక్కడ కొన్ని సలహాలున్నాయి:
    - ఈ రోజు కథలో మీరు దీనిని ఎక్కడ చూస్తున్నారు? దానినే మనం ఇప్పుడు చర్చిస్తున్నాము.
    - మీరు చెప్పే దానిని బహుశా తర్వాత మనం మాట్లాడవచ్చును.

- **వేదాంతం:** జవాబు చెప్పుటకు చాలా కష్టమైన ప్రశ్నలు లేక ఆలోచనలను ప్రజలు కలిగియుంటారు. కథలో నీవు ఏమి చూస్తున్నావు? ఒక నాయకునిగా దేవుని గురించి ప్రశ్న లేక ఒక పెద్ద విషయాన్ని నీవు ఎదుర్కొనుటకు ఇది ఉత్తమ సమయమా కాదా అని మీరు నిర్ణయించుకొనవలెను.

- **ప్రశ్నలు:** ఇతరులకు ప్రశ్న ప్రస్తావించకముందు బృందమును అడిగిన ప్రశ్నలకు ప్రతి ఒక్కరూ జవాబు ఇచ్చునట్లు వారికి ఎక్కువ సమయం ఇవ్వండి. సమయం అనుమతిస్తే, ఇతర విషయాలకు సంబంధించిన ప్రశ్నలు కూడా పరిగణనలోనికి తీసుకోబడతాయి. కొద్దిసేపు ఆపడం కూడా మంచిదే. తద్వారా ప్రజలు వేచియుండి వారిలో తిరుగుతున్న భావనల నుండి వెదకుటకు అనుమతిస్తుంది.

# తరగతి #8
# చివరి అసైన్మెంట్ (కేటాయించబడిన పని)

పాల్గొనువారు చిన్న గుంపుల్లో విడిపోవునట్లు చూడండి. ఒక్కొక్క గుంపుకు క్రింద ఇవ్వబడిన కథలో ఒకటి ఇవ్వండి. ఒకవేళ 12 కంటే ఎక్కువ గుంపులు ఉన్నట్లైతే, ఒకటి కంటే ఎక్కువ గుంపులకు అదే కథ ఇవ్వవచ్చును.

తరువాతి పేజీలోని పాఠ్యప్రణాళిక షీట్‌ను ఉపయోగించి, ప్రతి తరగతికి కొంత సమయమును కేటాయించి పాఠము అంతయు కేటాయించబడిన సమయంలోనే ముగించునట్లు చూడండి.

- పక్షవాయు రోగిని స్వస్థపరచుట: లూకా 5:17–26
- మంచి సమరయుడు: లూకా 10:25–37
- 5000 మందికి ఆహారంపెట్టుట: యోహాను 6:1–14
- 10 కుష్ఠ రోగులను స్వస్థపరచుట: లూకా. 17:11–19
- నిరంతరం పోరాడే విధవరాలు: లూకా 18:1–8
- పరిసయ్యుడు మరియు సుంకరి యొక్క ప్రార్థన: లూకా 18:9–14
- గ్రుడ్డి వానిని బాగు చేయుట: లూకా 18:35–42
- జక్కయ్య : లూకా 19:1–10
- పేతురు కుంటి వానిని బాగుచేయుట: అపొస్తలుల కార్యములు 3:1–10
- ఎలీషా మరియు విధవరాలి నూనె కుండలు : 2 రాజులు 4:1–7
- సమయేలు దేవుని స్వరమును వినుట: 1 సమూయేలు 3:1–14
- దావీదు అభిషేకించబడిన రాజు: 1 సమూయేలు 16:1–13

ప్రజలు ఎలా పాఠమును చెప్తారు లేక వారు పాఠ్య ప్రణాళికను ఎలా సమర్పించాలనే విషయాన్ని గుంపులో పంచుకొనునట్లు చూడండి. ఒకవేళ ఒకటికంటే ఎక్కువ బృందములు కథను చెప్పుటకు సిద్ధంగా ఉంటే అప్పుడు ఈ గుంపులు కలిసి చర్చించి పాఠాన్ని అభ్యాసం చేయవలెను. మిగిలిన సమయంలో వీలైనన్ని ఎక్కువ పాఠములు చెప్పబడునట్లు చూడండి.

పాఠాన్ని అందించుటకు, ఒక్కొక్కో తరగతిలో ప్రతి గుంపు వేర్వేరు ప్రజలను కేటాయించాలి. సమయాన్ని బట్టి, ప్రారంభం మరియు ప్రశ్నలు మాత్రమే ప్రస్తావించబడవలెను కానీ తరగతి అంతయు తీసుకొనకూడదు. పరిచయం, కథను చెప్పుట మరియు తిరిగి చెప్పుట అనునది తరగతి అంతయు లేక మరొక చిన్న గుంపు ద్వారా చెప్పబడవలెను.

సమర్పించిన (అందించిన) తరువాత, ప్రస్తుత గుంపుకు అభిప్రాయాలను ఫీడ్‌బ్యాక్‌గా ఇవ్వండి. వారు బాగుగా చేసిన మరికొన్ని ఉత్తమ విధానాలను చూడండి మరియు వారు అందులో బాగుగా చేయుటను చూడండి. వారు ఉత్తమ ఫలితాలు పొందునట్లు వారు ఒక్క విషయంలో ఉత్తమంగా చేయునట్లు చూడండి. ప్రత్యేకంగా కథ అందాన్ని సంతరించుకొనుటకు మరియు బైబిల్‌కు ఖచ్చితంగా నిలిచియుండకుండా ఉండే సమయాలను కూడా గమనించండి.

# పాఠ్య ప్రణాళిక షీట్

**ప్రారంభం:**

- చిన్నారులు తమ వ్యక్తిగత కథలను పంచుకొనునట్లు ఒక ప్రశ్న లేక ఒక క్రియ(ఆక్టివిటీ)ని ఎంచుకోండి.
- మీ జవాబు చిన్నారులకు ఉద్రేకము కలిగించుచున్నదా?
- అవును కాదు అను జవాబు కంటే ఎక్కువైన జవాబును ఇచ్చే ప్రశ్నను అడగండి.

**పరిచయం:**

- నిర్వచించదగిన మాటలు ఉన్నాయా?
- ఇప్పుడు భౌగోళిక ప్రాంతము ప్రాముఖ్యమైనదా?
- కథ జరుగకముందు ప్రాముఖ్యమైన సంఘటనలు తెలుసుకొనుటకు ఏవైనా ఉన్నాయా?
- వివరించదగిన ప్రాముఖ్యమైన సాంస్కృతిక తేడాలు ఏవైనా ఉన్నాయా?
- పునర్విమర్శ చేయదగిన గత కథల్లో నుండి ఏవైనా విషయాలున్నాయా?

**కథ చెప్పండి:**

- నేను చిన్నారులను కథలో పాల్గొనునట్లు చేయగలనా?
- కథను చాలా అర్థవంతంగా లేక ఆలోచింపచేసే నాటకీయ మూలకాలేవైనా ఉన్నాయా?
- బృందమునకు చూపించుటకు ఏదైనా దృశ్యరూపక వస్తువు ఏదైనా ఉన్నదా?
- పేర్లు మరియు స్థలముల వంటివి ఏదైనా కథలోని భాగములను సరిచేయవలసియున్నదా?
- చిన్నారులు కథను విని ఇతరులకు చెప్పునట్లు కథ యొక్క పొడవు ఉన్నదా లేక సరిపోతుందా?
- వారి అనుభవము నుండి చెప్పునట్లు కథలో ఎవరైనా వ్యక్తి ఉన్నాడా?

**తిరిగి చెప్పండి:**

- నా విద్యార్థులు దేనిని చేయుటలో నిజంగా ఆనందిస్తున్నారు?
- చిన్నారులతో చేయించునట్లు నేను ఇంతవరకు ఉపయోగించని క్రియ (ఆక్టివిటీ) ఏదైనా ఉన్నదా?
- చిన్నారులందరూ పాల్గొనునట్లు సరిపోయినంత సదుపాయాలున్నాయా?
- చిన్నారులు బైబిల్ కథను తిరిగి చెప్పునప్పుడు వారు లేఖనపరంగా ఖచ్చితత్వమును పాటిస్తున్నారా?

**ప్రశ్నలను కనుగొనండి:**

- పరిశుద్ధాత్ముడు ఈ చర్చను ఎక్కడ నడిపించవలననే ఆలోచన వచ్చునట్లు నేను ఈ కథను గురించి ప్రార్థించానా?
- కేవలం తలను మాత్రమే ఉపయోగించకుండా హృదయముకు పని అప్పగించే ప్రశ్నలు నాకున్నాయా?
- చిన్నారులు ఎక్కడ ఉన్నారనే విషయమును తెలుసుకొనునట్లు కథలో సరియైన భాగము ఏది? ఆ మార్గంలో పరిశుద్ధాత్ముడు నడిపించునట్లు చర్చను నడిపించుటకు సహాయపడే ప్రశ్నలను నేను కలిగియున్నానా?

**స్పందన ప్రశ్నలు:**

- నేను పాఠమును ఎలా ముగించుదును – ఏ స్పందన ప్రశ్న మంచిది?

# తరగతి #9
# సమర్పణ మరియు ఆశీర్వాదము

- పాల్గొనువారు సమీక్షను పూర్తిచేయునట్లు చూడండి
- అందుబాటులో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ సర్టిఫికేట్లు పొందుకొనునట్లు చూడండి
- బృందము యొక్క ఫోటోను తీసుకోండి
- బృందము కొరకు ఆశీర్వాద ప్రార్ధన చేయండి
- వీలైతే, ఒక పాటను పాడి నేర్పించండి: అందరూ వెళ్లబోయే ముందు ఆశీర్వాదము

# అపెండిక్స్ (అనుబంధం)


| | పేజీ(లు) |
|---|---|
| • ప్రపంచ నలుమూలల ఉండే చిన్నారులు | 36 |
| • సూచనలు | 37–38 |
| • బహుళ మేధస్సులు | 39 |
| • బైబిల్ కథలను చెప్పే ప్రక్రియను ఉపయోగించే నమూనా మార్పులు | 40 |
| • చిన్నారుల స్టోరీ బోర్డు తర్ఫీదు | 41 |
| • మరికొన్ని బైబిల్ కథలు చెప్పే ప్రక్రియ పుస్తక వనరులు | 42 |

# ప్రపంచ నలుమూలలా చిన్నారులు

**మా లక్ష్యం**
దేవుని రూపాంతర నిరీక్షణతో చిన్నారుల జీవితాలను ప్రభావితం చేయబోతున్నాము.

**మనము మాదిరి చూపిస్తూ జీవించే నిరీక్షణ ఏదనగా:**

రూపాంతర
సంబంధీకరణ
సంబంధిత సరదాలతో
కూడినది



**మమ్ములను నడిపించే సూత్రములు**
ప్రార్ధన
భాగస్వామ్యం
వినూత్న
సాధీకారిత
గుణాకారము
విశ్వసనీయ

**మా ప్రధాన పరిచర్యదృష్టి**
చిన్నారులను ప్రభావితం చేయుటకు విశ్వాసుల సమూహ వనరులను అందిస్తాము

kids around the world

**కిడ్స్ స్టోరీ లక్ష్యం**
దేవుని కథను చెప్పుటద్వారా మరియు పరిశుద్ధాత్మ పనిచేయుట ద్వారా దేవుని రూపాంతర నిరీక్షణతో చిన్నారుల జీవితాలను ప్రభావితం చేయుట.

**చిన్నారుల కథ లక్ష్యములు మరియు అంచనాలు**

- చిన్నారుల కథను పరిచయం చేయుట/దేవుని వాక్యమును బోధించుటలో బైబిల్ కథలు చెప్పే పద్ధతులు.
- నాయకుల మరియు చిన్నారుల హృదయములలో దేవుని ఆత్మ పనిచేయునట్లు ప్రజలను వ్యక్తిగతంగా మరియు సమూహంగా ఆయనకు మరియు ఇతరులకు సమీపంగా నడిపించుట.
- చిన్నారుల గుంపుతో కిడ్స్ స్టోరీని ఉపయోగించుటలో ఆత్మవిశ్వాసం.
- చిన్నారులు కేవలం నేర్చుకొనుట మరియు వారి వ్యక్తిగత జీవితాల్లో అన్వయించుకొనునటులు చూచుట మాత్రమే కాదు గానీ వారు ఈ కథలను వారి కుటుంబసభ్యులకు మరియు స్నేహితులకు తిరిగి చెప్పునట్లు చేయుట.
- అంతర్జాతీయంగా కిడ్స్ స్టోరీ వర్క్‌షాప్‌సను నడిపించుట ద్వారా ప్రజలను మరియు బృందములను అభివృద్ధి చేయుట.

# సూచనలు

**పాల్గొనేవారికి సూచనలు**
(మీ బైబిల్ కథలు చెప్పే ప్రక్రియలను ప్రారంభించుటకు ముందు, పాల్గొనేవారితో ఈ సూచనలను చర్చించండి.)

- **ప్రతి ఒక్కరికీ ఆహ్వానం:** మేము ప్రతి ఒక్కరూ పాల్గొనునట్లు అందరికీ సురక్షితమైన స్థలాన్ని కల్పించునట్లు చేయడమే.
- **పాల్గొనుట:** ప్రతి ఒక్కరూ చర్చలో పాల్గొనుట మా లక్ష్యము. మీకు వచ్చిన ప్రశ్నను "నాకు తెలియదు" అని చెప్పి ఇతరులకు పాస్ చేయవచ్చు.
    - **ఏకాభిప్రాయం లేకపోవుట:** ఎక్కువ శాతం మేము సరియైన జవాబు కొరకు చూచుటలేదు. విభిన్న కారణాల వల్ల పరిశుద్ధాత్ముడు ప్రతి ఒక్కరికీ విభిన్న విషయాలను ప్రత్యక్ష పరచవచ్చు. ఒకే కథ నుండి మనము ఎలా పెరిగాము మరియు మనకు ఏమి తెలిసియున్నది అనే విషయాలనుండి విభిన్న ఉద్దేశ్యములు మన అనుభవాలద్వారా రావచ్చు.
- **నిష్కపటంగా నిజాయితీగా ఉండండి:** మనకు జరిగిన దానిని ఇతరులతో మరియు దేవునితో పంచుకొనుటలో నిజాయితీగా ఉన్నప్పుడూ మాత్రమే ప్రభువులో ఎదుగుతాము మరియు ఇతరులతో సన్నిహితంగా ఉంటాము. అనేకసార్లు మనము చేసిన పనులనే చేయుటకు ఇతర చిన్నారులు ఇబ్బంది పడుతుంటారు.
- **'నా' ప్రతిపాదనలు:** "ఆ చర్చి ఇలా ఉంది" లేక "వారు అలా ఉన్నారు" లేక "మనము ఇలా ఉండాలి" అని మాట్లాడుతూ ఉంటాము కానీ మన "నా" అనే ప్రతిపాదనలు ప్రక్కనపెట్టి దేవుడు మనకు చెప్పే దానిని చేద్దాము.
- **ప్రస్తుత మరియు గత కథలు మాత్రమే:** అందరినీ ఒక చోట పెట్టి ఈరోజు మరియు ఇంతకు ముందు అధ్యయనం చేసిన కథలన్నింటిని చర్చించుట. కథను గురించి అందరిని ఒకే జ్ఞానముతో ఉంచుతుంది. పాల్గొనువారు బృందములుగా చర్చించిన కథలను తప్ప మరే ఇతర లేఖనపరమైన జ్ఞానముతో అంశములను చర్చలోనికి తీసుకురాకూడదు.
- **ఊహాత్మకంగా వినుట:** కథ ఎలా చెప్పబడిందో అలాగే నిన్ను నీవు ఆ కథలో ఊహించుకొనుము. నీవేమీ చూస్తున్నావు, భావిస్తున్నావు మరియు వింటున్నావు? ఇతర వ్యక్తులు ఏమి చేస్తున్నారు? నీవేమీ ఉద్రేకములను భావిస్తున్నావు?

నాయకునికి సూచనలు

- **ప్రార్థన:** ప్రభువు యెదుట నిమ్మళంగా ఉండుట కష్టమైనది అయినప్పటికి పరిశుద్ధాత్ముని మెల్లనిస్వరమును వినగలుగుతాము. ఇది నాయకుని సామర్థ్యమును మరియు ఫలితాన్ని బట్టి కాదు గానీ పరిశుద్ధాత్ముడు ప్రజల జీవితాలలో మరియు ప్రజలద్వారా పనిచేయును.

- **సహ–అభ్యాసకులు:** నాయకునిగా, మీరు అన్నీ జవాబులను కలిగియుండనవసరం లేదు – బైబిల్ భాగమునకు వెళ్ళండి లేక ఇతరులు చెప్పునట్లు అవకాశమివ్వండి. మీరు ఇతరుల నుండి నేర్చుకొనబోతున్నారని నమ్ముతు మీరు కథలు చెప్పే ప్రక్రియ తరగతిలోనికి వెళ్ళవలెను.

- **సురక్షితమైన వాతావరణం:** ఏదైనా నేర్చుకొనుట జరుగవచ్చు, ప్రజలు భద్రతను కలిగియుండవలెను, మరియు అది ఇలా జరుగును:
  - **మీ ప్రేక్షకులను తెలుసుకొనుట:** ఆత్మీయ, ఉద్రేకపరమైన, వ్యక్తిగత పరిస్థితులు
  - **శరీరకంగా:** గది ఉష్ణోగ్రత, గది లే ఔట్ మరియు వస్తు పరికరములు
  - **మానసికంగా:** తగ్గించి మాట్లాడకూడదు; లేక వ్యంగ్యంగా మాట్లాడ కూడదు అనేక అంగీకారములు వాడుము
  - **ఆత్మీయంగా:** ఏ ఒక్కరూ కూడా మరొకరికంటే లేఖనపరమైన పండితులు కారు ఎవరు యేసుకు సూపర్ స్టార్స్ కాలేరు.

- **దేవుడు మీకు ఎదురుపడునని ఎదురుచూడండి:** కథలోనికి వెళ్లి మన కథలతో దేవుని కథను చొచ్చుకొని పోయేటట్లు దేవుడు చేస్తాడని ఎదురుచూడుము. చాలాసార్లు మనము సమాచారాన్ని బదిలీచేసి పాల్గొనువారిమీద సమాచారం భారంగా వేయడం చేస్తాము.

- **పారదర్శకత:** సరియైనదిగా ఉన్నప్పుడూ బృందముతో ఉండుట మంచిది మరియు యధార్థంగా మరియు పారదర్శకంగా ఉండునట్లు అనుమతించుట మంచిది.

- **వినుము**
  - **పరిశుద్ధాత్మ:** కొన్నిసార్లు ఒక వ్యక్తి యొక్క స్పందనకు లోతుగా నడిపిస్తూ అనేక ప్రశ్నలు అడగమనే పరిశుద్ధాత్మ స్వరం వినబడుతుంది. ఇది ప్రతి ఒకరితో సంభవించాల్సిన అవసరం లేదు. ప్రజలు "యేసు, బైబిల్, ప్రేమ, దేవుడు" అను సాధారణ జవాబులిచ్చుటకు అలవాటుపడ్డారు – అది సరిగ్గా ఉన్నప్పుడు ప్రజలను నిర్దిష్ట స్పందన కొరకు అడుగుట మంచిది.

  - **పాల్గొనువారు:** మీ జవాబులతో త్వరగా స్పందించకండి లేక "నేను దీనినే చేయుదును" లేక "మీరు చేయవలసినది ఏదనగా..." అని చెప్పవద్దు. ప్రజలు దేనినైతే మీకు చెప్తున్నారో ఆ ప్రజల హృదయం వైపు చూడండి; పాల్గొనువారి మరియు గత కథలనుండి స్పందనలు మరియు ఆలోచనలతో అనుసంధానమవ్వండి. నిశ్శబ్దాన్ని చూసి భయపడకండి. నిమ్మళంగా వున్నప్పుడు పరిశుద్ధాత్ముడు ఎక్కువగా మాట్లాడుతాడు.

  - **నీవే:** ఇది నీ గురించి లేక నీకు తెలిసియున్న దానిని గురించి కాదు. మీ మనస్సులో చెలరేగే ఆలోచనలను వినండి మరియు వాటన్నింటిని ప్రక్కనపెట్టి వ్యక్తులకు మరియు వారి స్పందనల వైపు చెవియొగ్గండి. నీవే జవాబు చెప్పవలసిన అవసరం లేదు – దేవుడే చూచుకొనును.

# బహుళ మేధస్సులు

| మేధస్సు | బలములు | బోధన |
|---|---|---|
| వర్డ్ స్మార్ట్ | • మాటలను ఉపయోగించుట<br>• వినుట<br>• చదువుట మరియు వ్రాయుట<br>• మాట్లాడుట<br>• కంఠస్థం చేయుట | • కథలను చెప్పుట లేక చదువుట<br>• పుస్తకాలు వ్రాయుటను ఉపయోగించుట<br>• విద్యార్థులను చర్చలో ఉంచుట |
| మ్యూజిక్ స్మార్ట్ | • సంగీతం<br>• లయ<br>• పిచ్ | • పాటలద్వారా సత్యములను నేర్చుకొనుట<br>• పాటలు వ్రాయుటను ప్రోత్సహించుట<br>• మూడ్‌ను సెట్ చేయుటకు సంగీతమును ఉపయోగించుట |
| లాజిక్ స్మార్ట్: లెక్కలు మరియు సంఖ్యలు | • సంఖ్యలు<br>• తార్కిక కారణాలు చూపుట<br>• సంస్థ<br>• సమస్యను పరిష్కరించుట | • అధ్యయనం చేసిన దానిని విశ్లేషించుట<br>• చేధించే, ఆలోచించే ప్రశ్నలు అడుగుట<br>• సమస్యలు పరిష్కరించుటలో విద్యార్థులను కలిగియుండుట |
| పిక్చర్ స్మార్ట్ | • కళ<br>• బొమ్మలు గీయుట<br>• ఊహనలు<br>• చిత్రములను ఉపయోగించుట | • చిత్రములు, పోస్టర్లు, మ్యాప్స్ మరియు వీడియోలను ఉపయోగించుట<br>• విద్యార్థులు తమకు అర్థమైనదానిని గీయుట<br>• కళలను మరియు హస్తకళల కార్యక్రమములను ప్రణాళిక వేయుట |
| బాడీ స్మార్ట్: భౌతిక అనుభవం | • వ్యాయామ క్రీడలు<br>• నృత్యం<br>• చేతి నైపుణ్యతలు<br>• నటించుట | • డ్రామా మరియు పాత్రాభినయముతో కథలను నటించుట<br>• శారీరక కదలికలు, ఆటలు, డాన్స్‌ను ఉపయోగించుట<br>• విద్యార్థులు అధ్యయనం చేసే దానిని నమూనాలు చేయునట్లు చూడండి |
| పీపుల్ స్మార్ట్: ఇతరులతో పరస్పర సంభాషణ | • ఇతరులతో కలిసి పనిచేయుట<br>• చర్చలు<br>• ఇతరుల అవసరతలను తెలుసుకొనుట | • అంతర్గత క్రియలు నేర్చుకొనుట (చిన్న గుంపులు)<br>• సేవ కార్యక్రమాలను చేపట్టండి<br>• కలిసిపోవుట మరియు పరిచయ సమయాన్ని కలిగియుండుట |
| సెల్ఫ్ స్మార్ట్ / ప్రతిబింబం | • మనలను మనమే అర్థం చేసుకొనుట<br>• ఆత్మ పరిశోధన<br>• ఆత్మ పురికొల్పు<br>• ధ్యానము | • మౌన ధ్యాన సమయమును కలిగియుండుట<br>• స్వతంత్ర అధ్యయన సమయాన్ని తయారుచేయండి<br>• ఒక దానినుండి ఒకటి నేర్చుకొనుటను క్లుప్తపరచండి<br>• జర్నల్, గీయుట |
| నేచర్ స్మార్ట్ | • బహిరంగ స్థలాలు<br>• ప్రకృతి విషయాలు | • ప్రకృతితో అనుసంధానమయ్యే కార్యక్రమములు<br>• కథలు చెప్పుటకు సహజ ప్రదేశాలను ఉపయోగించండి.<br>• చర్చ ప్రారంభకులుగా ప్రకృతి నుండి వస్తువులను ఉపయోగించండి. |

## బైబిల్ కథలు చెప్పే ప్రక్రియను ఉపయోగించి రూపావళి షిఫ్టులు (సింప్లి ద స్టోరీ వెబ్‌సైట్ నుండి తీయబడినది)

బైబిల్ స్టోరీయింగ్‌ను నేర్చుకొనునప్పుడు మరియు ఉపయోగించునప్పుడు ప్రత్యేకంగా ప్రజలు లేఖన తర్ఫీదు మరియు పరిచర్యలో అనుభవం గల వారికి ఈ క్రింద కొన్ని నమూనా మార్పులకు ఉదాహరణలు ఇవ్వబడ్డాయి. కొన్ని సవాళ్లు అంశమును బట్టి మరియు కొన్ని సవాళ్లు తర్ఫీదుకు మనము ఉపయోగించే పద్ధతులను బట్టి కొన్ని సవాళ్లుంటాయి. ప్రతి ఒక్కరూ ఈ మరుపులను ఎదుర్కొనరు కానీ కొన్నింటిని మనలో చాలామంది ఎదుర్కొంటారు:

1. సమాచారాన్ని అందించుటకు బోధనకు బదులు ప్రశ్నలు ఉపయోగించుట.
2. ప్రశ్నలతో ప్రశ్నకు జవాబులిచ్చుట.
3. బోధకుడు కేంద్రీయ దృష్టి కాదు, కానీ దేవుని వాక్యమే కేంద్రీయ దృష్టియైయున్నది.
4. లోతుగా బోధించుటకు తెరువబడిన తలుపులు ఇంతకు ముందు తృణీకరించబడిన బోధింపలేని బోధనలు.
5. ప్రశ్నలను ఉపయోగించుట ద్వారా ఆలోచనకు అవకాశం కలుగుతుంది మరియు పరిశుద్ధాత్ముడు బోధించును.
6. సంప్రదాయ బద్ధం కాని బోధన నిర్మాణం నుండి ఫలితాలు పొందుతాము.
7. బైబిల్ స్టోరీయింగ్ ప్రజలను ఇతరులకు బోధించుటకు తర్ఫీదునిస్తుంది.
8. సహజ ఫలితాలుగా మారుటకు లక్ష్యము కష్టమగును.
9. బోధించబడిన వారి ద్వారా బోధకులు ప్రభావితమగునట్లు అనుమతిస్తుంది.
10. బోధన ఏదనగా వ్రాయబడిన పుస్తకాలు లేక భౌతిక సాధనాల నుండి స్వేచ్ఛను కలిగియుండేది.
11. క్రైస్తవ వాతావరణంలో లోపల మరియు బయట పరిచర్య చేయుటకు ప్రజలను తర్ఫీదు చేయుట.
12. ప్రజలు బోధకుని కనుగొనగలిగినప్పుడు సమాచారాన్ని ఇచ్చుటకు బోధకులు ఎదురుచూస్తారు.
13. సమాచారము చెప్పబడదు తమ కొరకు ప్రశ్నలు కనుగొనుటకు ప్రశ్నలు సహాయపడతాయి.
14. ఉత్సాహపూరితమైన చర్చలు జరుగుతాయి, కానీ అంశము మరియు మర్యాదగా ప్రవర్తించే ప్రవర్తన స్వాధీనంలోనే ఉంటాయి.
15. జ్ఞానము కలిగిన వారు వెనక్కి తగ్గి అందరూ కనుగొనునట్లు అనుమతిస్తారు.
16. బోధకులు బాగుగా వినుట నేర్చుకొని నడిపించే వారి వద్దనుండి వచ్చే జవాబులకు స్పందిస్తారు.
17. కథకు వెలుపల నుండి లేక బయట నుండి వచ్చే సమాచారమును ఉపయోగించకపోవుట.
18. విద్యావంతులు మాట ద్వారా సూచనలిచ్చే వారి ప్రపంచంలో ఉండి నేర్చుకొనుటకు ప్రయత్నిస్తారు.
19. వ్రాయబడిన నోట్సు లేకుండా లేఖనములను సిద్ధపరచుట మరియు పంచుకొనుటలో నైపుణ్యతలను సంపాదించుట.
20. జీవితాలను మార్చే పనిలో వాక్యమును మరియు పరిశుద్ధాత్మను నమ్ముట.
21. ఒక్క ప్యాసేజ్‌లో ఉండుట ద్వారా వస్తువు యొక్క ఐక్యత కనిపిస్తుంది.
22. సౌకర్యంగా ఉండుటకు కథలోని ఆలోచనలను చర్చించవలెను గానీ సిద్ధపడిన మానసిక జాబితా మీద కాదు.
23. యవనస్తులు ఇతరుల కొరకు విలువైన ఆత్మీయ సమాచారమును కనుగొనగలరు.
24. విద్యాహీనులు దేవుని వాక్యమునుండి లోతైన ఆత్మీయ సత్యములను సంపాదించవచ్చును.
25. సత్యము కథలో కొద్ది కొద్దిగా బయటికి వస్తుంది మరియు అంతర్గతీకరిస్తూ, అభ్యాసకునికి అన్వయించుకొనునట్లు తెలియజేస్తుంది.
26. లేఖనములను యెరిగిన వారు మరియు కొత్తవారు కూడా ఒకరితో మరొకరు కలిసి నేర్చుకుంటారు.
27. సాంఘిక ఆర్థిక మరియు జాతి వివక్షత గుర్తింపును కోల్పోతుంది.
28. ఉన్నతంగా భావించే ప్రజలు దేవుడు చూచునట్లుగా తమ గొప్పతనాన్ని విడిచిపెట్టి ఇతరులలో విలువను చూచుట మొదలుపెడతారు.
29. ధ్యానము స్వభావికత సంతరించుకొనుటకు పాటుపడుతుంది.
30. చిన్న ప్యాసేజ్‌లోని లోతును కనుగొనుట అందరిని ఆశ్చర్యపరచును.
31. చదువులేని వారు మరియు చదువుకున్న వారు వారు క్లిష్టంగా ఆలోచించవచ్చును.
32. బైబిల్ కథలు చెప్పే ప్రక్రియ బోధకులను మరియు అభ్యాసకులను లోతుగా ఆలోచింపజేస్తుంది.
33. లేఖన భాగములను జ్ఞాపకముంచుకొనుట అనునది కంఠస్థం చేసినంత సులభమైనది!
34. చదువుకున్నవారు ముద్రించబడిన పేజీలను చూడకుండానే బైబిల్ వాక్యములను నేర్చుకొనగలరు.
35. ప్రజలు బైబిల్ కథలు చెప్పే ప్రక్రియను సులభంగా ఉపయోగిస్తూ సహ-నడిపింపును చేయగలరు.
36. హాజరగువారు అవసరతను బట్టి తర్ఫీదు తేదీలు నిర్ణయించండి.
37. బోధకులు సమస్తము ఎరిగిన వారి వలె కాకుండా ఆసక్తి కలిగిన అభ్యాసకులుగా మరవచ్చు.
38. ప్రజలు కథను నేర్చుకొనుట ద్వారా జ్ఞాపకముంచుకొని ఇతరులతో పంచుకొనగలరు.

# చిన్నారుల స్టోరీ బోర్డు తర్ఫీదు

**చిత్ర ఆకారాలను కత్తిరించడం:**

- అందంగా చివరి వరకు కత్తిరించకుండా ముందుగానే సుమారుగా కత్తిరించండి.
- తరువాత చుట్టూ గీతపై చివరిగా కత్తిరించండి.
- ఒక కథకు ఒకసారి చిత్ర ఆకారాలను కత్తిరించవచ్చు లేక అన్నీ ఒకేసారి కత్తిరించవచ్చు.
- చిత్ర ఆకారాలు శుభ్రంగా కనబడునట్లు స్టోరీ బోర్డును వాడబోయే ముందు మీ చేతులు శుభ్రం చేసుకోండి.

**చిత్ర ఆకారాలను భద్రపరచుట:**

- శ్రద్ధగా ఉంచితే ఈ వస్తువులు జీవిత కాలము భద్రంగా ఉంటాయి.
- చిత్ర ఆకారాలన్నింటిని ఒక కిట్‌లో ఉంచండి.
- మీరు చిత్ర ఆకారాలను కిట్‌లో నుండి తీసినట్లైతే సాధ్యమైనంత త్వరగా వాటిని తిరిగి అదే స్థానంలో పెట్టండి.
- ప్లాస్టిక్ సంచుల్లో లేక పేపర్ సంచిలో దాచియుంచండి.
- సంఖ్య లేక నమూనా ప్రకారం సర్దండి.

**సిద్ధపాటు:**

- చిత్ర ఆకారాలను మీ స్వంతంగా అభ్యసించండి మరియు చిన్నారుల ముందు చేయకండి. వారికి అది ఆశ్చర్యపరచునట్లు చూడండి!
- కథల పుస్తకాన్ని తీసుకోండి మరియు బోర్డు మీద చిత్ర ఆకారాలు ఏ స్థానంలో పెట్టాలో చూడండి.
- ఒకసారి బోర్డుమీద చిత్ర ఆకారాలు వచ్చాక, వాటిని చివరి నుండి మొదలుపెట్టి మొదలువరకు తీసేయండి. మీరు వాటిని మరొక బైబిల్ మీద ఉంచినట్లైతే, పైన ఉంచవలసిన మొదటి ఆకారం మీకు పైన ఉంటుంది.
  యేసు చిన్నారులను దీవించుటయనే కథను చూపించండి.
- చిన్నారులు వచ్చినప్పుడు నేపథ్యం మరియు దృశ్యములను బోర్డు మీద అతికించండి. అది ఉత్తేజాన్ని సృష్టిస్తుంది!
  యేసు చిన్నారులను దీవించుటయనే కథను చూపించుట.
- కొన్నిసార్లు చిన్నారులు తరగతిలోనికి వచ్చినప్పుడు వారికి చిత్ర ఆకారాలను అందించుట ద్వారా మీకు అది సహాయపడవచ్చును. మీరు వారిని పిలిచినప్పుడు వారు వచ్చి బోర్డు మీద దానిని పెట్టునట్లు వారిని సిద్ధంగా ఉండమని చెప్పండి. ఇది ప్రత్యేకంగా అల్లరిచేసే విద్యార్థులకు ఫలవంతంగా ఉంటుంది – దానిని సరిగ్గా చేయునట్లు వారు జాగ్రత్తగా వింటారు!

**సూచనలు:**

- బోర్డు మీద మీ దృష్టి కోణమును గమనించండి. బోర్డు మీద చిన్న చిత్రాల ఆకారాలను బోర్డు పై భాగంలో పెట్టుట ద్వారా అవి ఇంకా దూరంగా కనపడునట్లు చేస్తున్నారు.
  తప్పిపోయిన గొర్రె కథను దృశ్యరూపకంగా చూపించండి.
- చిత్ర ఆకారాలు పైకి పెట్టవద్దు. వాటిని వరుసలో క్రమంగా అమర్చండి.
  ప్రజల సంఖ్యతో చూపించండి.
- కథను వాస్తవంగా కనబడునట్లు చేయండి.
- మీ ఊహనలను ఉపయోగించండి, సృష్ట్యాత్మకంగా ఉంచండి.

# మరికొన్ని బైబిల్ కథలు చెప్పే ప్రక్రియ పుస్తక వనరులు

అంతర్జాతీయ మిషన్ బోర్డు (IMB) www.imb.org

- కథలు చెప్పే ప్రక్రియను సెర్చ్ లైన్‌లో ఉంచండి

అంతర్జాతీయ ఒరాలిటీ నెట్వర్క్ www.internationaloralitynetwork.com

- వనరులు
- ఫేస్‌బుక్: అంతర్జాతీయ ఒరాలిటీ నెట్వర్క్

స్టీవన్ జేమ్స్ www.stevenjames.net

- వనరులు మరియు డౌన్లోడ్ చేయదగిన నోట్సు (పుస్తకం: క్రియేటివ్ స్టోరీ టెల్లింగ్ కరదీపిక. StandardPub. 2002.)

ప్రపంచ నలుమూలలా చిన్నారులు www.kidsaroundtheworld.com

- కిడ్స్ స్టోరీ బోర్డు సెట్స్, పాఠ్యాంశాలు, తర్ఫీదు పుస్తకాలు.
- ఫేస్‌బుక్: ప్రపంచనలుమూలలా చిన్నారులు; కిడ్స్ స్టోరీ

మైఖేల్ నొవెలి

- పుస్తకం: షేప్డ్ బై ద స్టోరి. జోండర్‌వన్. 2008.

ఒరాలిటీ పద్ధతులు www.oralitystrategies.org

- స్టోరీ సెట్స్, వీడియోలు, ఆర్టికల్స్
- ఫేస్‌బుక్: ఒరాలిటీ స్ట్రాటిజీస్

రియల్ లైఫ్ మినిస్ట్రీస్/నావ్ ప్రెస్ www.rlmchurchtraininganddevelopment.com

- పుస్తకాలు మరియు పాఠ్యాంశాలు
- వాక్ త్రు బైబిల్. స్టోరీ త్రూ ద బైబిల్. 2011

సింప్లీ ద స్టోరీ మరియు దేవుని స్టోరీ ప్రాజెక్ట్ www.SimplytheStory.com www.gods story.org

- తర్ఫీదు, వనరులు మరియు డౌన్లొడబుల్ చేతి పుస్తకం

మార్క్ స్నోడెన్ www.truthsticks.com

- పుస్తకం: ట్రూత్ దట్ స్టిక్స్ విత్ ఏవరి విల్స్, నవ్ ప్రెస్. 2010
- ఫేస్‌బుక్: ట్రూత్ స్టిక్స్

ఉపయోగించబడే లేఖన భాగములు www.siutraining.org

- డౌన్‌లోడ్ మేకింగ్ డిసైపుల్స్ ఆఫ్ ఓరల్ లెర్నర్స్‌బీ ఆన్ లైన్ తర్ఫీదు, వనర్లు, ఆర్టికల్స్

సోమా కమ్యూనిటీస్ www.somacommunities.org/soma school

- ట్రైనింగ్, పాఠ్య అంశములు

యస్.టి.4.టి: www.storyingt4t.ning.com

- ట్రైనింగ్ మానువల్ మరియు స్టోరీస్ స్పెసిఫికల్లీ ఫర్ డిసైప్లింగ్ చిల్డ్రన్ (యస్ టి ఫర్ కిడ్స్)

స్టోరీ 4 ఆల్ www.story4all.com

- వీక్లీ పోడ్కాస్ట్: స్టోరీ ఫర్ ఆల్ ఆన్ ఐ ట్యూన్స్

జాన్ వాల్ష్ www.bibletelling.com

- తర్ఫీదు, కరికులం (బుక్: కథ చెప్పుటలో కళ, మూడి పబ్లిషర్స్, 2003)
- ఫేస్‌బుక్: బైబిల్ చెప్పుట

kids around the world

www.kidsaroundtheworld.com